మీరే చదువరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
ప్రపంచవ్యాప్త వార్తలు చదవండి...

PRGI REGD NO: TGTEL/25/A1385

# నేటి ఈవార్తలు

NETI EVARTHALU దినపత్రిక

www.evarthalu.com

మీరే విలేకరి..
క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
మీ ప్రాంతంలోని వార్తలు పంపండి..

సోమవారం SUNDAY 30-3-2026 | జగిత్యాల JAGITIAL | పేజీలు: 8 PAGES:8 | వెల రూ.2.00 PRICE: 2.00
సంపుటి: 1 Volume:1 ‖ సంచిక: 270 Issue: 270

Published from Jagitial
Circulated to Telangana

30 మార్చి 2026 - సోమవారం శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉత్తరాయణం - వసంత ఋతువు చైత్ర మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:16 సూర్యాస్తమయం - సా. 6:25 తిథి ద్వాదశి ఉ. 7:10 వరకు తరువాత త్రయోదశి సంస్కృత వారం ఇందు వాసరః నక్షత్రం మఖ మ. 2:47 వరకు తరువాత పూర్వ ఫల్గుని(పుబ్బ) యోగం శూల సా. 4:50 వరకు కరణం భాలవ ఉ. 7:10 వరకు కౌలవ రా. 7:03 వరకు వర్జ్యం రా. 10:58 నుండి రా. 12:36 వరకు దుర్ముహూర్తం మ. 12:44 నుండి మ. 1:33 వరకు మ. 3:10 నుండి మ. 3:59 వరకు రాహుకాలం ఉ. 7:47 నుండి ఉ. 9:18 వరకు యమగండం ఉ. 10:49 నుండి మ. 12:20 వరకు గుళికకాలం మ. 1:51 నుండి మ. 3:23 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:40 నుండి తె. 5:28 వరకు అమృత ఘడియలు మ. 12:21 నుండి మ. 1:58 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:56 నుండి మ. 12:45 వరకు

## కండోమ్స్‌కూ కొరత!



పశ్చిమాసియా యుద్ధం కారణంగా కండోమ్ల తయారీకి అవసరమైన ముడిసరుకుల సరఫరా నిలిచిపోవడంతో, వాటి ఉత్ప త్తి గణనీయంగా పడిపోయింది. తయారీలో లూబ్రికేషన్ కోసం వాడే సిలికాన్ ఆయిల్ కొరత ఏర్పడడంతో ఉత్పత్తి గణనీయంగా తగ్గింది.

టెహ్రాన్: దీనికి తోడు కండోమ్ చిరిగి పోకుండా ఉండటానికి ఉపయోగించే అమ్మోనియా ధరలు 40 శాతానికి పైగా పెరగడం తయారీ దారులకు పెను భారంగా మారినట్లు తెలుస్తోంది. అనేక సంవత్సరాలుగా గల్ఫ్ దేశాల నుంచే అమ్మోనియా దిగుమతి అవుతుంది. అయితే హోర్ముజ్ జలసంధి మూసివేతతో రవాణా నిలిచిపోయి సరఫరాకు తీవ్ర విఘాతం కలిగింది. ముడిసరుకుల ధరలు పెరగడం, రవాణా ఇబ్బం దుల వల్ల రానున్న రోజుల్లో కండోమ్ల ధరలు భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## అమెరికా అవాక్స్ విమానం ధ్వంసం

### నిఘా ఈ3- సెంట్రీపై ఇరాన్ దాడి

రియాద్: ఇరాన్‌తో జరుగుతోన్న యుద్ధంలో అమెరికాకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. కదన రంగంలో దళాలకు కళ్లు, చెవుల మాదిరిగా ఉపయోగపడే నిఘా విమానం ఈ3-సెంట్రీపై ఇరాన్ దాడి చేసి ధ్వంసం చేసింది. సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్‌లో ఈ ఘటన చోటు తరువాయి 2 వ పేజీలో...

## అమెరికా చేతుల్లోకి ఖర్గ్ ఐలాండ్



టెహ్రాన్: పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు మరింత దట్టంగా కమ్ముకుంటున్నాయి. ఇరాన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అమెరికా సంచలన చర్యకు దిగింది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ 'ఖర్గ్ ఐలాండ్'ను అమెరికా దళాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఇరాన్ ముడి చమురు ఎగుమతుల్లో దాదాపు 90 శాతం ఈ దీవి నుంచే జరుగుతాయి. ఈ మెరుపు దాడితో ఇరాన్ తరువాయి 2 వ పేజీలో...



# నో ట్రంప్.. నో కింగ్



### అమెరికాలో కోటి మంది నిరసన.. యుద్ధం వేళ ట్రంప్‌కు భారీ షాక్

అమెరికాలో అధ్యక్షుడుట్రంప్‌నకు వ్యతిరేకంగా జరిగిన 'నో కింగ్స్ ర్యాలీ'లో దాదాపు కోటి మంది పాల్గొన్నారు. మీడియా నివేదికల ప్రకారం, శనివారం ఈ ప్రదర్శన లు 50 రాష్ట్రాలలో 3,300కు పైగా ప్రదేశాలలో జరిగాయి. గత అక్టోబర్‌లో జరిగిన 'నో కింగ్స్' ప్రదర్శనలతో పోలిస్తే, ఈసారి సుమారు 10 లక్షల మంది అదనంగా హాజరయ్యారని, అలాగే దాదాపు 600 అదనపు కార్యక్రమాలు నిర్వహించా రని నిర్వాహకులు తెలిపారు. ట్రంప్ పరిపాలనలోని పలు విధానాలపై తాము ఆగ్రహంగా ఉన్నామని నిరసనకారులు చెబుతున్నారు.




వాషింగ్టన్: ఇరాన్‌తో పెరుగుతున్న ఉద్రిక్తతలు, కఠినమైన వలసల అమలు, పెరుగుతున్న ద్రవ్యోల్బణం పట్ల వారు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. అనేక ప్రదేశాలలో, ప్రజలు ట్రంప్ – ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్‌లను విమర్శిస్తూ, తరువాయి 2 వ పేజీలో...



# ముదిగుంట.. నీళ్లకుంట

### ప్రతి ఇంటికి ఇంకుడు గుంత భేష్

ఒక ప్రజా ఉద్యమంగా నీటి సంరక్షణ.. గ్రామంలో గణనీయంగా భూగర్భజలాలు

సంక్షోభ సమయంలో వదంతులు నమ్మొద్దు.. 132వ మన్ కీ బాత్‌లో మోదీ

నీటి సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఇప్పుడు ప్రతి గ్రామంలో కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇందుకు తాను సంతోషిస్తున్నానని ప్రధాని మోదీ చెప్పారు. ఆకాశవాణి, దూరదర్శన్ ద్వారా ప్రసారం అయిన ప్రధాని మోదీ 132వ "మన్ కీ బాత్" కార్యక్రమంలో ఆయన ఆదివారం మాట్లాడారు. కొన్ని చోట్ల పాత చెరువులను శుభ్రం చేస్తున్నారని, మరికొన్ని చోట్ల వర్షపు నీటిని సంరక్షించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని పర్కొన్నారు. అమృత్ సరోవర్ అభియాన్ కింద కూడా... దేశవ్యాప్తంగా దాదాపు 70,000 అమృత్ సరోవర్లు నిర్మించారని తెలిపారు.

న్యూఢిల్లీ: వర్షాకాలం రాక ముందే ఈ సరస్సులను శుభ్రపరిచే పని కూడా ప్రారంభమైందని తెలిపారు. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ నీటి సంరక్షణ పాటిస్తున్న కొన్ని గ్రామాల ఉదాహరణల కూడా మోదీ ప్రస్తావించారు. అందులో తెలంగాణలోని ముదిగుంట గ్రామం కూడా ఉంది. ప్రధాని మోదీ ఈరోజు తన మన్ కీ బాత్‌లో తెలంగాణలోని మంచిర్యాల జిల్లా జైపూర్ -2 వ పేజీలో...



## బంగారం-వెండి ధరలు

| | |
|---|---|
| బంగారం (గ్రాము- 24 క్యారెట్స్): | రూ.14,809 |
| వెండి (గ్రాము): | రూ.250 |
| ప్లాటినం (గ్రాము): | రూ.5,671 |

# స్కాంల కాంగ్రెస్

కాంగ్రెస్ హయాంలో 20 కుంభకోణాలు.. సీఎం తమ్ముడు విచారణకు సిద్ధమైతే నేనూ రెడీ

### సిట్టింగ్ జడ్జి విచారణకు వెళ్దామా?.. సీఎం రేవంత్‌కు హరీశ్ రావు సవాల్

సీఎం రేవంత్ రెడ్డి.. తన బావమరిది, తమ్ముడిపై ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. దీనిపై హౌస్ కమిటీ విచారణకు తాను సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. 'మీ తమ్ముడి అవినీతిపై విచారణకు సిద్ధమైతే.. నేనూ సిద్ధమే.



హైదరాబాద్, మార్చి 29 (ఈవార్తలు):మీ బావమరిది అమృత్ టెండర్లు, సింగరేణిలో అవినీతిపై కమిటీ వేసేందుకు నీవు సిద్ధమైతే.. దానికీ సిద్ధమే' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఛాలెంజ్ చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై హౌస్ కమిటీ, సీఐడీ విచారణలు వద్దని.. తామిద్దరమే కలిసి సిట్టింగ్ జడ్జి విచారణకు వెళ్దామంటూ సీఎంకు సవాల్ విసిరారు. 'సవాల్ చేసి అడుగుతున్నా.. విచారణకు సిద్ధమా?' అంటూ సీఎం రేవంత్‌ను హరీశ్ రావు సూటిగా తరువాయి 2 వ పేజీలో...

## విశ్వవాణి




యుద్ధంతో అల్లాడుతున్న ఇరాన్‌కు రష్యా భారీ సాయం చేస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో మానవత్వం కోణంలో ఇరాన్‌కు 300 టన్నుల ఔషధాలు, 150 టన్నుల ఆహారాన్ని అందజేసింది.

# పాడి.. అసెంబ్లీలో పెంట

### కడియం వైపు 'గన్' సంజ్ఞలు.. సస్పెండ్ చేయాలని కాంగ్రెస్ డిమాండ్

అసెంబ్లీలో బీఆర్ఎస్, కాంగ్రెస్ సభ్యుల మధ్య మాటల యుద్ధ తీవ్రస్థాయిలో కొనసాగింది. మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడే సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేయిచూపిస్తూ గుండాగిరి చేస్తూ బెదిరింపులకు పాల్పడినట్లు కాంగ్రెస్ సభ్యులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



హైదరాబాద్, మార్చి 29 (ఈవార్తలు): మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. దళిత వర్గానికి చెందిన కడియం శ్రీహరి మాట్లాడుతుంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేయి చూపించుకుంటూ, బెదిరిస్తూ.. గుండాగిరి చేస్తూ మాట్లాడటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఇంకా ఎన్నిరోజులు దళిత వర్గానికి -2 వ పేజీలో...



# అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యుల సస్పెన్షన్

### సభ కార్యకలాపాలకు అడ్డు పడుతున్నారని రెండ్రోజులు సస్పెండ్

శాసన సభ కార్యకలాపాలకు అడ్డుపడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను రెండు రోజుల పాటు సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.

హైదరాబాద్, మార్చి 29 (ఈవార్తలు): రాఘవ కన్‌స్ట్రక్షన్స్ మైనింగ్‌పై హౌస్ కమిటీ వేయాలని బీఆర్ఎస్, సభ్యులు నినాదాలు చేస్తూ స్పీకర్ పోడియం ముందు బైఠాయించి సభా కార్యకలపాలకు -2 వ పేజీలో...



# రెండు చోట్ల బరిలో దళపతి

### తమిళనాట విజయ్ శంఖారావం

234 సీట్లలో ఒంటరి పోరు

తమిళనాడు ఎన్నికల ప్రక్రియ హీట్ ఎక్కింది. ఏప్రిల్ 23న తొలివిడత సమరానికి సమయం దగ్గర పడుతున్న సమయంలో పార్టీలు అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తూ ఎన్నికల బరిలోకి దిగుతున్నాయి. ఈ రోజు టీవీకే పార్టీ అధినేత విజయ్ 234 చోట్ల పోటీ చేసే అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.

చెన్నై: విజయ్ స్వయంగా రెండు చోట్ల పోటీ చేస్తున్నారు. తమిళనాట ఎన్నికల బరిలో ఉన్న ఇతర ప్రధాన పార్టీలు ఏవీ కూడా సొంతంగా 234 చోట్ల పోటీకి దిగకపోవడం గమనార్హం. తొలిసారిగా అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నా, విజయ్ మాత్రం తగ్గేదేలా అన్న సంకేతాలు పంపుతున్నారు. -2 వ పేజీలో...



# నేతల నాటకాలు!

### దుర్యోధనుడిగా మంత్రి.. కట్టప్పగా ఎమ్మెల్సీ

రవీంద్ర భారతిలో అట్టహాసంగా స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్

తెలంగాణ శాసనసభ సభ్యుల కోసం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వేదికగా నిర్వహించిన 'స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్' అట్టహాసంగా జరిగింది. నిత్యం రాజకీయాలు, ప్రజా సమస్యలతో బిజీగా ఉండే నాయకులు.. ఈ వేదికపై తమలోని అసలైన కళాకారులను బయటకు తీశారు.

హైదరాబాద్, మార్చి 29 (ఈవార్తలు): పౌరాణిక పాత్రల నుండి జానపద నృత్యాల వరకు ప్రతి ఒక్కరూ తమదైన శైలిలో అదరగొట్టారు. ఈ వేడుకలో మంత్రి వాకిటి శ్రీహరి ప్రదర్శన ప్రధాన ఆకర్షణగా నిలిచింది. దుర్యోధనుడి వేషధారణలో ఆయన పలికిన డైలాగులు, తరువాయి 2 వ పేజీలో...

# రాశి ఫలాలు



30.3.2026

మేషం: వృత్తి వ్యాపారాలలో తొందరపాటు నిర్ణయాలు చేయటం వలన నష్టాలు తప్పవు. దీర్ఘకాలిక ఋణ ఒత్తిడి అధికమౌతుంది. చేపట్టిన వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి. గృహ వాతావరణం కొంత చికాకుగా ఉంటుంది. ఉద్యోగమున అధికారుల ఆగ్రహానికి గురవుతారు. నిరుద్యోగులకు శ్రమకు తగిన ఫలితం ఉండదు.

వృషభం: సోదరుల నుండి శుభకార్య ఆహ్వానాలు అందుతాయి. ఇంటా బయట ప్రశాంత వాతావరణం ఉంటుంది. ఆకస్మిక ధన ప్రాప్తి కలుగుతుంది. నిరుద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. వృత్తి వ్యాపారాలలో శ్రమాధిక్యత పెరిగినప్పటికీ ఆశించిన లాభాలు పొందుతారు. ఉద్యోగస్తులు ఆశించిన మార్పులు చోటు చేసుకుంటాయి.

మిధునం: దూరపు బంధువుల నుండి అందిన సమాచారం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. ఉదర సంబంధిత అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. ఆదాయ మార్గాలు మందగిస్తాయి. శుభకార్యాల కొరకు వృధా వ్యయం చేస్తారు. వృత్తి వ్యాపారాలు నిదానంగా సాగుతాయి. ఉద్యోగస్తులకు అదనపు పనిభారం ఉంటుంది.

కర్కాటకం: దూర ప్రయాణాలు అనుకూలిస్తాయి. కుటుంబ సభ్యుల మధ్య సఖ్యత పెరుగుతుంది. చేపట్టిన పనులలో జాప్యం ఉన్నప్పటికీ నిదానంగా పూర్తి చేస్తారు. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుంచి కొంత బయటపడతారు. వ్యాపారాలలో నూతన ప్రోత్సాహకాలు అందుకుంటారు. వృత్తి ఉద్యోగాలలో లభించిన అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి.

సింహం: చిన్ననాటి మిత్రులతో ఒక వ్యవహారంలో వివాదాలు కలుగుతాయి. వృత్తి వ్యాపారాలలో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ముఖ్యమైన వ్యవహారాలు సకాలంలో పూర్తికావు. అవసరానికి చేతిలో ధనం నిలువ ఉండదు. నిరుద్యోగులకు లభించిన అవకాశాలు చేజారుతాయి. ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి.

కన్య: దూరప్రాంత బంధు మిత్రుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలిస్తాయి. అవసరానికి ఆప్తుల సహాయ సహకారాలు అందుతాయి. వ్యాపారాలలో కీలక నిర్ణయాలు అమలుపరుస్తారు. ఉద్యోగస్తులకు విధులలో ఆటంకాలు తొలగుతాయి. నిరుద్యోగులకు శుభవార్తలు అందుతాయి.

తుల: అన్ని వైపుల నుండి లాభాలు అందుకుంటారు. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. ఆరోగ్య విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. సమాజంలో పెద్దల ఆదరణ కలుగుతుంది. ఆకస్మిక ధన ప్రాప్తి కలుగుతుంది. వ్యాపార విషయమై ఇతరుల సలహాలు అంతగా కలిసిరావు. ఉద్యోగమున అనుకూలత పెరుగుతుంది.

వృశ్చికం: ఇంటా బయట ఊహించని ఖర్చులు ఎదురవుతాయి. ప్రయాణాలలో వాహన విషయంలో ఇబ్బందులుంటాయి. దైవానుగ్రహంతో కొన్ని పనులు సకాలంలో పూర్తి చేస్తారు. వృత్తి వ్యాపారాలు అంతంత మాత్రంగా సాగుతాయి. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలు చికాకు కలిగిస్తాయి. నిరుద్యోగ ప్రయత్నాలు మందకొడిగా సాగుతాయి.

ధనస్సు: ప్రారంభించిన పనులు మందకొడిగా సాగుతాయి. నూతన ఋణయత్నాలు సాగిస్తారు. వృత్తి ఉద్యోగాలలో ఇతరులతో వాదనకు వెళ్లకపోవడం మంచిది. వాహన ప్రయాణాలలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి. కుటుంబ వాతావరణం కొంత చికాకు కలిగిస్తుంది. వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి.

మకరం: చుట్టుపక్కలవారితో ఆస్తి వివాదాలు పరిష్కారం దిశగా సాగుతాయి. బంధు మిత్రులతో విందు వినోదాది కార్యక్రమాలలో పాల్గొంటారు. జీవిత భాగస్వామితో దైవ దర్శనాలు చేసుకుంటారు. ఆకస్మిక ధన లబ్ది కలుగుతుంది. వ్యాపారాలలో నూతన లాభాలు అందుతాయి. ఉద్యోగమున స్థిరత్వం కలుగుతుంది.

కుంభం: ఇంటా బయట విశేషమైన గౌరవ మర్యాదలు లభిస్తాయి. సంతాన ఆరోగ్య విషయంలో శుభవార్తలు అందుతాయి. చేపట్టిన పనులలో అప్రయత్న కార్యసిద్ధి కలుగుతుంది. వృత్తి వ్యాపారాలలో ఆర్థిక పురోగతి సాధిస్తారు. ఉద్యోగస్తుల శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుంది. నిరుద్యోగులకు ఉన్నత అవకాశాలు అందుతాయి.

మీనం: సంతాన ఉద్యోగ ప్రయత్నాలు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగమున భావోద్వేగాలు అదుపులో ఉంచుకోవాలి. కుటుంబ సభ్యుల ప్రవర్తన మానసికంగా బాధిస్తుంది. ధన పరమైన ఇబ్బందులు కలుగుతాయి. దూర ప్రయాణ సూచనలు ఉన్నవి. వృత్తి వ్యాపారాలు కొంత నిరాశ కలిగిస్తాయి. దైవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

# రెండు చోట్ల బరిలో దళపతి

మొదటి పేజీ తరువాయి

టీవీకే తరపున పోటీ చేస్తున్న అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన పార్టీ అధ్యక్షుడు విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. "నేను మీ కోసం అన్ని చోట్లా ఉండలేను, అందుకే నేను నమ్మే వ్యక్తులను మీ ముందుకు పంపుతున్నాను" అంటూ విజయ్ చేసిన ప్రసంగం అభిమానుల్లో జోష్ నింపింది. తమ పార్టీ తరపున అందరూ కొత్తవారినే బరిలోకి దింపుతున్నట్లు విజయ్ ప్రకటించారు. ఆయన మాత్రం చెన్నై నగరంలోని పెరంబూర్, తిరుచిరాపల్లి ఈస్ట్ నుంచి పోటీ చేయనున్నట్లు వెల్లడించారు. ఈ రెండు స్థానాలు ప్రస్తుతం అధికార డీఎంకే ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. రాజకీయ అరంగేట్రంలోనే రిస్క్ తీసుకుంటూ, బలమైన క్యాడర్ ఉన్న స్థానాలను ఎంచుకోవడం ద్వారా తాను తగ్గేదేలేదని విజయ్ స్పష్టం చేశారు. నామినేషన్ పత్రాల్లో తన పేరును 'సి. జోసెఫ్ విజయ్' అని పేర్కొనబోతున్నట్లు ఆయన స్వయంగా వెల్లడించారు. ఇక విజయ్ పార్టీ తరపున కొందరు కీలక నేతలు పోటీ చేస్తున్నారు. విజయ్ తన కోర్ టీమ్ సభ్యులైన పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్ ను టి.నగర్ నుంచి పోటీకి దింపుతున్నారు. అదేవిధంగా విల్లివాక్కం నుంచి ఆధవ్ అర్జున, థౌజండ్ లైట్స్ నుంచి జె.సి.డి. ప్రభాకర్ ను అభ్యర్థులుగా ఖరారు చేశారు. ఇక ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కొలత్తూరులో వి.ఎస్. బాబును పోటీకి పెట్టారు. సెల్వంలో డీఎంకే కీలక నేత, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్‌పై చేపాక్ పోటీ చేయనున్నారని విజయ్ వెల్లడించారు. ఈ అభ్యర్థుల ప్రకటనలో ఒక ఆసక్తికర సంఘటన చోటుచేసుకుంది. విజయ్ వద్ద సుమారు 30 ఏళ్లుగా డ్రైవర్‌గా పనిచేస్తున్న రాజేంద్రన్ కుమారుడు శబరినాథన్‌కు విరుగంబాక్కం టికెట్ కేటాయించారు. తన పేరు ప్రకటించగానే శబరినాథన్ స్టేజీపైనే కన్నీళ్లు పెట్టుకోగా, విజయ్ స్వయంగా అతని కన్నీళ్లు తుడిచి అక్కున చేర్చుకున్నారు. "సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన వారే ప్రజల రక్షకులు" అని విజయ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### విజయ్ ప్రధాన హామీలు

అభ్యర్థుల జాబితాతోనే తన ఎన్నికల మ్యానిఫెస్టోను విజయ్ ప్రకటించారు. మద్యం, డ్రగ్స్ రహిత తమిళనాడును ఆవిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులకు నెలకు రూ.4 వేలు,



డిప్లొమా చేసిన వారికి రూ.2 వేలు ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో పారదర్శకత, జాప్యం లేకుండా పరీక్షల నిర్వహణ ప్రక్రియ చేపడతామని వెల్లడించారు. 12వ తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు చదువుకునే వారికి రూ.20 లక్షల వరకు పూచీకత్తు లేని రుణ సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# సభ్యుల సస్పెన్షన్

మొదటి పేజీ తరువాయి

అడ్డుపడుతున్నందునా..వారిని రెండు రోజుల పాటు..ఈ బడ్జెట్ సెషన్ సమావేశాలు ముగిసే వరకు సభ నుంచి సస్పెండ్ చేయాలని శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు సస్పెన్షన్ తీర్మానం పెట్టారు. ఈ తీర్మానం మేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ బీఆర్ఎస్ సభ్యులను రెండు రోజుల పాటు..అంటే ఈ బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు(ఆది, సోమవారాలు) సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లుగా ప్రకటించారు. సభలో కీలకమైన బడ్జెట్ చర్చ జరగకుండా బీఆర్ఎస్ సభ్యులు అడ్డుతగలడం విచారకరం అని ఈ సందర్భంగా శ్రీధర్ బాబు విమర్శించారు. సస్పెండ్ అయిన వారిలో హరీశ్‌రావు, కేటీఆర్, జగదీశ్‌రెడ్డి, గంగుల కమలాకర్, కౌశిక్‌రెడ్డి, మాధవరం కృష్ణారావు, లక్ష్మారెడ్డి, అనిల్ జాదవ్, కోవ లక్ష్మి, మహిపాల్ రెడ్డి, మాణిక్ రావు, పద్మారావు, చింత ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సునితాలక్ష్మారెడి, కల్వకుంట్ల సంజయ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, కాలేరు వేంకటేశ్, విజయుడు, కేపీ వివేకానంద తదితరులు ఉన్నారు.

# అమెరికా చేతుల్లోకి ఖర్గ్ ఐలాండ్

మొదటి పేజీ తరువాయి

ఆర్థిక మూలాలను అమెరికా గట్టిగా దెబ్బతీసినట్లయింది. అమెరికా వైమానిక, నౌకాదళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ ను పూర్తిచేసినట్లు సమాచారం. అంతేకాకుండా త్వరలో ఇరాన్ భూభాగంలోకి సైన్యాన్ని పంపేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోంది. ఇందుకోసం ఇప్పటికే పశ్చిమాసియాకు అదనపు బలగాలను తరలిస్తున్నట్లు నివేదికలు వస్తున్నాయి. అమెరికా నేరుగా ఇరాన్ గడ్డపైకి సైన్యాన్ని పంపాలని నిర్ణయించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలపై ఇరాన్ అనుకూల వర్గాలు చేసిన దాడులకు ప్రతిగా అమెరికా ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. మరోవైపు హర్మూజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడం తో ఆ మార్గాన్ని తమ నియంత్రణలో ఉంచుకునేందుకు అమెరికా దళాలు భీకరంగా పోరాడుతున్నాయి.

# నో ట్రంప్.. నో కింగ్

మొదటి పేజీ తరువాయి

వారిని పదవి నుంచి తొలగించాలని కోరుతూ పోస్టర్లను ప్రదర్శించారు. కాగా, ఈ నిరసనల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేదని వైట్ హౌస్ తెలిపింది. వైట్ హౌస్ ఈ నిరసనలను "థెరపీ సెషన్లు"గా అభివర్ణించింది. ఇవి సాధారణ ప్రజలపై పెద్దగా ప్రభావం చూపవని పేర్కొంది. మరోవైపు, ట్రంప్ తన నిర్ణయాలు దేశాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో తీసుకున్నవని వాదిస్తున్నారు. తాను "రాజు"ను కానని, తనపై ఉన్న ఆరోపణలు అవాస్తవమని కూడా ఆయన పదే, పదే చెబుతూ వస్తున్నారు. ట్రంప్‌పై ఆగ్రహం అమెరికాలోనే కాకుండా ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలో కూడా వ్యక్తమైంది.

## అమెరికా అవాక్స్ విమానం ధ్వంసం

మొదటి పేజీ తరువాయి

చేసుకొంది. ఈ విషయాన్ని అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ జర్నల్ వెల్లడించింది. యుద్ధరంగంలో ఈ3-సెంట్రీ అవాక్స్ సాధారణ విమానం కాదు. బోయింగ్-707 మోడల్‌లో మార్పులు చేసి గగనతలంలో ఓ కమాండ్ సెంటర్‌లా దీనిని రూపొందించారు. ఇది శత్రుదేశాల డ్రోన్లు, క్షిపణులు, యుద్ధ విమానాలు, ట్యాంకర్ విమానాల కదలికలను పసిగడుతుంది. 250 మైళ్ల పరిధిలో గగనతలంలో ఏం జరిగినా ఈ ఒక్క విమానమే గుర్తించగలదు. అమెరికా ఎయిర్ ఫోర్స్ కర్నల్ జాన్ వెనబల్ మీడియాతో మాట్లాడుతూ.. యుద్ధ రంగంలో అమెరికా సామర్థ్యంపై ఈ ఘటన ప్రభావం ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా గల్ఫ్ ప్రాంతంపై నిఘా ఉంచడం.. పరిస్థితిపై అవగాహన తెచ్చుకోవడంలో తమ దళాలు సమస్యలను ఎదుర్కోవచ్చని వెల్లడించారు. అమెరికా గగనతల ఆపరేషన్లకు ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్‌బేస్ అత్యంత కీలకం.

# పాడి.. అసెంబ్లీలో పెంట

మొదటి పేజీ తరువాయి

చెందిన మాపై దౌర్జన్యం చేస్తారు? కౌశిక్ రెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కోరారు. పలువురు మంత్రులు సైతం కౌశిక్ రెడ్డి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కౌశిక్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేయాలని స్పీకర్ ను కోరారు. బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ.. 'పాడి కౌశిక్ రెడ్డి చర్యలు సభ్యసమాజం తలదించుకునేదిలా ఉంది. దళితులంటే బీఆర్ఎస్‌కు లెక్కలేదు. నిన్నటి నుంచి బీఆర్ఎస్ కావాలనే సభ జరగకుండా చేస్తుంది. సభలో సీఎం స్వయంగా కమిటీ వేస్తామని చెప్పినా వినడం లేదు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పిన మారడం లేదు. హరీశ్ రావు, కేటీఆర్‌లు కౌశిక్ రెడ్డి చర్యలపై మౌనంగా ఉండటం దేనికి సంకేతం. కౌశిక్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేయాలి' అంటూ స్పీకర్ ను కోరారు. శాసన సభలో కడియం శ్రీహరి పట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వ్యవహరించిన తీరుపై ఎథిక్స్ కమిటీ ద్వారా విచారణ జరిపించి, చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కౌశిక్ రెడ్డి ఇదే రీతిలో వ్యవహరిస్తే బడ్జెట్ సమావేశాల నుంచి సస్పెండ్ చేయాలని సూచించారు. ఈ మేరకు శాసన సభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానం మేరకు పాడి కౌశిక్ రెడ్డి అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగిస్తున్నట్లుగా స్పీకర్ ప్రకటించారు. ఎథిక్స్ కమిటీ నివేదిక మేరకు కౌశిక్ రెడ్డిపై చర్యలు ఉంటాయని తెలిపారు.

# నేతల నాటకాలు!

మొదటి పేజీ తరువాయి

గంభీరమైన నటన చూసి సభికులు మంత్రముగ్ధులయ్యారు. మంత్రిలోని పౌరాణిక నటుడిని చూసి అందరూ ఆశ్చర్యపోయారు. మరోవైపు.. 'బాహుబలి' సినిమాలో అత్యంత ప్రజాదరణ పొందిన కట్టప్ప పాత్రలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఒదిగిపోయారు. ఆయన వేషధారణ, నడక తీరు కట్టప్పను గుర్తుచేస్తూ అలరించాయి. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు తనదైన శైలిలో గిరిజన సాంప్రదాయ నృత్యాన్ని ప్రదర్శించారు. గిరిజన సంస్కృతిని ప్రతిబింబిస్తూ ఆయన వేసిన అడుగులు అందరినీ ఆకట్టుకున్నాయి. సీనియర్ నటుడు శోభన్ బాబు నటించిన సూపర్ హిట్ పాటకు రామచంద్ర నాయక్ చేసిన డాన్స్ హైలైట్‌గా నిలిచింది. తనదైన గ్రేస్‌తో ఆయన చేసిన స్టెప్పులకు కేకలు వినిపించాయి. వైరా ఎమ్మెల్యే రామ్‌దాస్ నాయక్ గిరిజన పాటకు హుషారుగా డాన్స్ చేశారు. ఆయన ఉత్సాహాన్ని చూసి తోటి ఎమ్మెల్యేలు కూడా తలలూపారు. ప్రజాప్రతినిధులందరూ ఒకే వేదికపై చేరి తమ కళలను ప్రదర్శించడం చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కల్చరల్ మీట్ తెలంగాణ అసెంబ్లీ చరిత్రలో ఒక చిరస్మరణీయమైన వేడుకగా నిలిచిపోతుందని రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# స్కాంల కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

ప్రశ్నించారు. తప్పు చేయకపోతే ఎందుకు తోక ముడుస్తున్నారు? అని నిలదీశారు. 20 కుంభకోణాలపై విచారణకు ప్రభుత్వానికి తాము లేఖ రాశామని హరీశ్ రావు గుర్తు చేశారు. సీఎం రేవంత్‌కు దమ్ముంటే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కుంభకోణాలపై తమ పోరాటం ఆపేదే లేదని బల్లగుద్ది మరీ చెప్పారు. మంత్రి పొంగులేటి కంపెనీ అవినీతికి పాల్పడిందని హరీశ్ రావు ఆరోపించారు. దీనిలో అవినీతి జరిగినట్లు సభలో సీఎం రేవంత్ అంగీకరించారని గుర్తుచేశారు. మైనింగ్‌లో తప్పు జరిగినట్లు నిండు సభలో సీఎం ఒప్పుకున్నారన్నారు. ఆధారాలతో పాటు మంత్రి పొంగులేటి దొరికిపోయారని పేర్కొన్నారు. అయినా ముఖ్యమంత్రి ఎదురుదాడి చేస్తున్నారని మండిపడ్డారు. దీనికి సమాధానం లేకనే.. సీఎం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. సీఐడీ.. రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని దర్యాప్తు సంస్థ అని.. దీని విచారణలో వాస్తవాలు వెలుగులోకి రావని హరీశ్ రావు అన్నారు. ఈ అక్రమాలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవి నుంచి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బర్తరఫ్ చేయాలంటూ సీఎం రేవంత్‌ను డిమాండ్ చేశారు.

### కౌశిక్‌రెడ్డిపై పగబట్టిన ప్రభుత్వం

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై అనేక అక్రమ కేసులు బనాయించారని హరీశ్ రావు విమర్శించారు. కౌశిక్‌రెడ్డిపై పగబట్టినట్లు ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రశ్నించే గొంతులపై దాడి చేస్తున్నారంటూ మండిపడ్డారు. తెలంగాణలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 'దళితులకు సీఎం రేవంత్ చేసిందేంటి?' అని ప్రశ్నించిన ఆయన.. దళిత, గిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. సభలో చెప్పలేని రీతిలో సీఎం రేవంత్ మాట్లాడుతున్నారని హరీశ్ చెప్పారు. శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేయాలంటే.. రేవంత్‌పైనే వేయాలన్నారు. ఎథిక్స్ కమిటీ వేయాలంటే.. సీఎంపైనే వేయాలన్నారు. అసెంబ్లీ నడిపే తీరు ఇదేనా అంటూ ముఖ్యమంత్రిని నిలదీశారు. గంటల తరబడి అడిగినా అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు.

# కేసీఆర్ దళిత వ్యతిరేకి: రేవంత్

హైదరాబాద్, మార్చి 29 (ఈవార్తలు): బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ దళిత వ్యతిరేకి అని సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆరోపణలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి తొలి దళిత ముఖ్యమంత్రిని చేస్తా అనే హామీని కేసీఆర్ తుంగలో తొక్కారని అన్నారు. తన కేబినెట్ ద్వారా కూడా తనకు ఎస్సీలపై ఉన్న వ్యతిరేకతను బయటపెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ హయాంలో 2018 తర్వాత కొప్పుల ఈశ్వర్ కు మాత్రమే మంత్రి పదవి ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో దళితులకు డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి, స్పీకర్ వంటి కీలక పదవులిచ్చి గౌరవించామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. కానీ కేసీఆర్ మాత్రం భట్టి విక్రమార్కను వ్యక్తిగతంగా అవమానించేలా ప్రవర్తించారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మరోవైపు అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.. ఎమ్మెల్యే కడియం శ్రీహరి పట్ల వ్యవహరించిన తీరుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. కడియం శ్రీహరి పట్ల కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరును బీఆర్ఎస్ నేతలు సమర్థిస్తారా..? అని ప్రశ్నించారు.

### మనిషన్నాక కొంత కళాపోషణ ఉండాలె

రవీంద్ర భారతిలో జరిగిన స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మీట్‌లో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'నిత్యం ప్రజా సమస్యలతో తీరిక లేకుండా నాయకులు ఉంటారు. కానీ మనిషి అన్నాక కొంత కళాపోషణ ఉండాలి. తమలో ఉన్న ప్రతిభను చాలా మంది ఎంఎల్ ఏ లు,ఎంఎల్సీ లు మరిచిపోయారు. ఉమ్మడి రాష్ట్రంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయంలో ఎంఎల్ ఏ లు,ఎంఎల్సీ లకు క్రీడా పోటీలు నిర్వహించేవారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఈ సంప్రదాయాన్ని కొనసాగించలేదు. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలల్లో ఎంఎల్ ఏ లు,ఎంఎల్సీ లు తమలోని ప్రతిభను తెరపైకి తెచ్చారు. ఎంఎల్ ఏ లు,ఎంఎల్సీ లు రాష్ట్రం లో ని 50 లక్షల మంది విద్యార్థులకు స్ఫూర్తి నిస్తాయి. క్రీడల్లో రాణించిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది.

# ముదిగుంట.. నీళ్లకుంట

మొదటి పేజీ తరువాయి

మండలం ముదిగుంట గ్రామ ప్రజల సామూహిక కృషిని ప్రత్యేకంగా అభినందించారు. గ్రామంలోని 400 కుటుంబాలు ఏకతాటిపైకి వచ్చి, తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం ద్వారా నీటి సంరక్షణను ఒక ప్రజా ఉద్యమంగా మార్చారని ప్రశంసించారు. ఈ బృహత్తర చర్య వల్ల గ్రామంలో భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగిందని చెప్పారు. అలాగే కలుషిత నీరు లేకుండా పోయి, వ్యాధులు కూడా తగ్గాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలను ప్రస్తావించిన ప్రధాని ముఖ్యంగా యుద్ధ సంక్షోభం.. భారత్ ఎదుర్కొంటున్న సమస్యల గురించి వివరించారు. ఈ సంక్షోభ సమయంలో ఎలాంటి వదంతులను నమ్మవద్దని ప్రభుత్వం ప్రజలకు విజ్ఞప్తి చేస్తోందని చెప్పారు. "ప్రభుత్వం అందించిన సమాచారాన్ని మాత్రమే విశ్వసించండి. కొంతమంది వాతావరణాన్ని అస్తవ్యస్తం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అలా చేయడం ద్వారా వారు దేశానికి హాని చేస్తున్నారు." అని ఆయన అన్నారు. ప్రధాని ప్రసంగంలోని ముఖ్యమైన అంశాలు ఆయన మాటల్లోనే.. మిత్రులారా, ప్రస్తుతం యుద్ధం జరుగుతున్న ప్రాంతం మన ఇంధన అవసరాలకు ఒక ప్రధాన కేంద్రంగా ఉంది. ఇది పెట్రోల్- డీజిల్ విషయంలో ప్రపంచవ్యాప్త సంక్షోభానికి దారితీస్తోంది. మన ప్రపంచ సంబంధాలు, వివిధ దేశాల నుండి మనం పొందుతున్న సహకారం, మరియు గత దశాబ్ద కాలంలో మనం పెంపొందించుకున్న బలాలు ఈ సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొనేందుకు భారతదేశానికి వీలు కల్పించాయి. పౌరులందరూ అప్రమత్తంగా ఉండాలని, వదంతులకు మోసపోవద్దని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వం అందించే నిరంతర సమాచారాన్ని విశ్వసించి, దాని ఆధారంగా చర్యలు తీసుకోండి. మన 140 కోట్ల మంది పౌరుల బలంతో గత సంక్షోభాలను ఎలాగైతే మనం అధిగమించామో, అలాగే ఈసారి కూడా ఈ క్లిష్ట పరిస్థితి నుండి మనమందరం కలిసి విజయం సాధిస్తామని నాకు ఎప్పటిలాగే దృఢమైన నమ్మకం ఉంది. ప్రపంచవ్యాప్తంగా మార్చి నెల అత్యంత అల్లకల్లోలంగా గడిచింది. కోవిడ్-19 కారణంగా ప్రపంచం ఇప్పటికే సుదీర్ఘకాలం పాటు సవాళ్లను ఎదుర్కొందని మనందరికీ గుర్తుంది. కోవిడ్-19 సంక్షోభాన్ని అధిగమించిన తర్వాత, ప్రపంచం నూతన ప్రగతి పథంలోకి ప్రవేశిస్తుందని మనమందరం ఆశించాము. అయినప్పటికీ, ప్రపంచంలోని వివిధ ప్రాంతాలలో యుద్ధ, ఘర్షణ పరిస్థితులు కొనసాగుతూనే ఉన్నాయి. మన పొరుగున నెల రోజులకు పైగా భీకర యుద్ధం కొనసాగుతోంది. మన కుటుంబాలలో లక్షలాది మందికి ఈ దేశాలలో, ముఖ్యంగా గల్ఫ్‌లో పనిచేస్తున్న బంధువులు ఉన్నారు. అక్కడ ఉన్న కోటి మందికి పైగా భారతీయులకు అన్ని రకాల సహాయాన్ని అందిస్తున్న గల్ఫ్ దేశాలకు నేను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను' అని తెలిపారు. యుద్ధ విషయాలే కాకుండా గత నెలలో జమ్మూ కాశ్మీర్ జట్టు రంజీ ట్రోఫీని గెలుచుకోవడంపై ప్రత్యేకంగా ప్రస్తావించారు ప్రధాని మోదీ. గత నెల చివర్లో కర్ణాటకలోని హుబ్లీలో చాలా ఉత్కంఠభరితమైన మ్యాచ్ జరిగిందని ప్రధాని అన్నారు. ఈ మ్యాచ్‌లో గెలిచి జమ్మూ కాశ్మీర్ క్రికెట్ జట్టు రంజీ ట్రోఫీని కైవసం చేసుకుంది. దాదాపు ఏడు దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఆ జట్టు తన తొలి రంజీ ట్రోఫీ టైటిల్‌ను కైవసం చేసుకోవడం అత్యంత సంతోషకరమైన విషయమని చెప్పిన ప్రధాని రంజీ ట్రోఫీ సీజన్‌లో 60 వికెట్లు తీసిన యువ కాశ్మీరీ బౌలర్ ఆకిబ్ నబీ ప్రదర్శన గురించి కూడా మెచ్చుకున్నారు. అదేవిధంగా టీ20 ప్రపంచకప్‌లో భారత్ చారిత్రాత్మక విజయం సాధించినప్పుడు, దేశవ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయని చెప్పారు. ఇక దేశంలోని అనేక ప్రాంతాల్లో వేసవి ఇప్పుడే ప్రారంభం అయిందని చెప్పిన ప్రధాని నీటి సంరక్షణ పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గత 11 సంవత్సరాలుగా, నీటి సంరక్షణ ప్రచారం ప్రజలలో గణనీయమైన అవగాహనను కల్పించిందని చెప్పారు. దీనిలో భాగంగా దేశవ్యాప్తంగా దాదాపు 5 మిలియన్ల కృత్రిమ నీటి నిల్వ నిర్మాణాలు సిద్ధం చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇటీవల, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఒక స్ఫూర్తిదాయకమైన ప్రయత్నం జరిగింది. కేవలం ఒక్క గంటలోనే 2,51,000కు పైగా చెట్లను నాటి, కొత్త గిన్నిస్ ప్రపంచ రికార్డును నెలకొల్పారని ప్రధాని తన మన్ కీ బాత్‌లో పేర్కొన్నారు.

### భారతీయుల ప్రాణాలతో కాంగ్రెస్ గేమ్స్

పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై కాంగ్రెస్ పార్టీ చేస్తోన్న వ్యాఖ్యలు అత్యంత ప్రమాదకరమని, ఓట్ల రాజకీయం కోసం కోటి మంది భారతీయుల ప్రాణాలను ఆ పార్టీ పణంగా పెడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు. ఆదివారం కేరళలోని పాలక్కాడ్‌లో జరిగిన ఎన్డీయే భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ కాంగ్రెస్, ఎల్డీఎఫ్ కూటములపై విరుచుకుపడ్డారు. పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగుతున్న తరుణంలో, భారత్‌పై దాని ప్రభావం తక్కువగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తోందని ఆయన చెప్పారు. ముఖ్యంగా కేరళకు చెందిన లక్షలాది మంది గల్ఫ్ దేశాల్లో ఉపాధి పొందుతున్నారని, వారి భద్రత కోసం రాయబార కార్యాలయాలు 24 గంటలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఇంతటి సున్నితమైన అంతర్జాతీయ సంక్షోభం సమయంలో కాంగ్రెస్ చేస్తున్న వ్యాఖ్యలు గల్ఫ్ దేశాల్లో ఉన్న మన వారిని ఇబ్బందుల్లో నెట్టేలా ఉన్నాయని రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ ఇంత దిగజారుతుందా? అని నిలదీశారు. కేరళం దశాబ్దాలుగా స్వార్థ రాజకీయాల మధ్య చిక్కుకుపోయిందని ప్రధాని అన్నారు. మేం అధికారంలోకి వస్తే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అనేక కుంభకోణాలకు పాల్పడుతూ రెండు కూటములు అధికారాన్ని మార్చుకుంటున్నాయన్నారు. జాతీయ స్థాయిలో ఈ రెండు కూటములు పార్టీలు కలిసి పనిచేస్తాయని రాష్ట్రంలో మాత్రం ప్రత్యర్థులుగా నటిస్తాయని ఫైర్ అయ్యారు. కేరళ రాజకీయాలపై స్పందిస్తూ.. దశాబ్దాలుగా ఎల్డీఎఫ్, యూడీఎఫ్ కూటములు రాష్ట్రాన్ని లూటీ చేశాయని ప్రధాని ఆరోపించారు. వీరిద్దరి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. కేంద్రం పంపే నిధులను రాష్ట్రంలోని పాలకపక్షాలు పక్కదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. కేరళంలో యువత, మహిళలు, రైతులు బీజేపీ వైపు మొగ్గు చూపుతున్నారని, వచ్చే ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని మోదీ ధీమా వ్యక్తం చేశారు. కేరళ సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# శ్రావణుడే స్ఫూర్తి

## తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతంలో 15 శాతం కట్.. తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుకు ఆమోదం

హైదరాబాద్, మార్చి 29 (ఈవార్తలు): వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల పట్ల తెలంగాణ ప్రభుత్వం కఠినంగా వ్యవహరించనుంది. అలాంటి వారి జీతంలో 15 శాతం వరకు కోత విధించేందుకు ఉద్దేశించిన కీలక బిల్లును ఆదివారం తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులకు కూడా ఈ చట్టం వర్తించనుంది. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, వయోవృద్ధుల శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సభలో “తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లు, 2026”ను ప్రవేశపెట్టగా, సభ్యులందరూ దీనికి మద్దతు తెలిపారు. ఈ కొత్త చట్టం ప్రకారం, తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదని తేలిన ఉద్యోగుల స్థూల జీతం (గ్రాస్ శాలరీ) నుంచి 15 శాతం కోత విధిస్తారు. ఈ మొత్తాన్ని నేరుగా వారి తల్లిదండ్రులకు చెల్లిస్తారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, వృద్ధ తల్లిదండ్రులకు రక్షణ కల్పించడంలో ఈ బిల్లు ఒక చరిత్రాత్మక ముందడుగు అని అభివర్ణించారు. సమాజంలో మానవ సంబంధాలు, బంధుత్వాలు బలహీనపడి, కేవలం సంపాదన, భౌతిక సుఖాలకే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. “కన్నవారు కన్నీరు పెట్టే పరిస్థితి రావడం సమాజానికి మంచిది కాదు. తల్లిదండ్రులను గౌరవించని వారిలో భయం కలిగించేందుకే ఈ చట్టాన్ని తీసుకొచ్చాం” అని సీఎం స్పష్టం చేశారు. 2007లో కేంద్రం చట్టం తెచ్చినా



ఆశించిన ఫలితాలు రాలేదని, అందుకే ఈ బిల్లును ఒక సామాజిక బాధ్యతగా తీసుకొచ్చామని తెలిపారు. “ఏ ఒక్క తల్లి లేదా తండ్రి తమ చివరి రోజుల్లో నిరాశ్రయులు కాకూడదన్నదే మా ఉద్దేశం” అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమాజంలో ఏ కుటుంబంలోనూ తల్లిదండ్రులు అనాథలుగా మిగిలిపోకూడదన్న బలమైన సంకల్పంతోనే ఈ రోజు శాసనసభలో ఒక కీలకమైన బిల్లును ప్రవేశపెట్టాం. వృద్ధాప్యంలో కన్నవారికి అండగా నిలవాలనే బాధ్యత, భావోద్వేగంతో ఆలోచించి “తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ, మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లు - 2026”ను సభ ముందుకు తీసుకొచ్చాం. తల్లిదండ్రుల పట్ల భక్తి లేనివారిలో భయాన్ని కలిగించడమే ఈ చట్టం ఉద్దేశం. ఈ రోజుల్లో మనిషి బంధాలు, అనుబంధాలను మరిచిపోయి భౌతిక సుఖాల కోసం పాకులాడుతున్నాడు. చివరికి పేగుబంధాన్ని కూడా విస్మరిస్తున్నాడు. కన్నవారి కన్నీళ్లు ఈ సమాజానికి అస్సలు మంచిది కాదు. పిల్లలు, మహిళల రక్షణ కోసం మన దేశంలో ఎన్నో చట్టాలున్నాయి. కానీ వృద్ధుల సంరక్షణ విషయంలో ఉన్న చట్టాలు సరిపోవడం లేదు. బతికున్నప్పుడు గుక్కెడు మెతుకులు పెట్టని బిడ్డలు, వారు పోయాక ఆస్తుల కోసం కొట్లాడుకోవడం చూస్తుంటే చాలా బాధగా ఉంటుంది. పురాణాల్లో శ్రవణ కుమారుడు తల్లిదండ్రుల సేవకే జీవితాన్ని అంకితం చేశాడు. మనందరం ఆయన్ను ఆదర్శంగా తీసుకుంటే ఇలాంటి చట్టాల అవసరమే రాదు. కానీ నేటి పరిస్థితులు అలా లేవు. వేలకోట్ల సామ్రాజ్యాన్ని నిర్మించిన రేమండ్స్ అధినేత విజయ్ పథ్ సింఘానియా తన ఆస్తినంతా కొడుక్కి రాసిచ్చి, చివరి రోజుల్లో సొంత ఇంటి నుంచి గెంటేయబడి అద్దె ఇంట్లో ఉండాల్సిన దుస్థితిని చూశాం. “పిల్లలకు సర్వస్వం ఇచ్చి నేను పెద్ద తప్పు చేశాను, నాకంటే దారుణమైన స్థితి ఏ తండ్రికీ రాకూడదు” అని ఆయన తన ఆత్మకథలో రాసుకున్న మాటలు మనసును కలిచివేస్తాయి. ఒకప్పుడు ఉమ్మడి కుటుంబాల్లో ఒకరు కాకపోయినా మరొకరు పెద్దవాళ్లను చూసుకునేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. నాకు తెలిసిన ఒక ప్రజాప్రతినిధే తండ్రికి క్యాన్సర్ వస్తే చికిత్స చేయించకుండా నిర్లక్ష్యం చేశాడు. ఇలాంటి వారిని సమాజం బహిష్కరించాలి. అందుకే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులే కాదు, ప్రజాప్రతినిధులమైన మనల్ని కూడా ఈ చట్టం పరిధిలోకి చేర్చాం. ఈ చట్టంతో అన్ని సమస్యలూ పరిష్కారమవుతాయని నేను చెప్పడం లేదు. కానీ, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులకు ఒక భరోసా, ధైర్యం ఇవ్వాలన్నదే మా ప్రయత్నం. ఇది ఒక సామాజిక బాధ్యత. అందుకే ఈ బిల్లుకు పార్టీలకు అతీతంగా అందరూ ఏకగ్రీవంగా మద్దతివ్వాలని మనస్ఫూర్తిగా విజ్ఞప్తి చేస్తున్నాను... అంటూ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.





## మీరిచ్చే ప్రతి పైసా.. ప్రజాస్వామ్య పరిరక్షణకే!

ఉన్నది ఉన్నట్లు చెప్పే తత్వం..
ఎవరికీ కొమ్ముకాయని పథం..
ప్రజా సమస్యలపై యుద్ధం..
ప్రజా హితమే మా శపథం..
ప్రజాపోరులో మేము సంసిద్ధం..
ఇదే నేటి ‘ఈవార్తలు’ నైజం!

అక్షరమే అస్త్రంగా, ప్రభుత్వాన్ని సరైన దారిలో నడిపించే శస్త్రంగా, వార్తలను నిక్కచ్చిగా అందిస్తూ సాగుతున్న అలుపెరుగని ప్రయాణం మాది. పాలకుల తప్పులను ఎండగడుతూ, వ్యవస్థలను గాడిలో పెట్టే శక్తిమంతమైన శస్త్రం నేటి ‘ఈవార్తలు’. ఎవరికీ తలొగ్గని కలం, న్యాయం కోసం గొంతెత్తే గళం.. మన పత్రిక. నిష్పక్షపాత జర్నలిజం మనుగడ సాగించాలంటే అది ప్రజాబలంతోనే సాధ్యం. మీరు అందించే ప్రతి పైసా ఆర్థిక దన్ను మాత్రమే కాదు, అక్రమాలపై మేము ఎక్కుపెట్టే అస్త్రానికి పదును. ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటానికి, నిజాలను నిర్భయంగా చాటిచెప్పడానికి మాతో చేయి కలపండి. సత్యాన్వేషణలో భాగస్వాములుకండి.. ప్రజాస్వామ్య పరిరక్షణలో తోడుగా నిలవండి.

- శ్రావణ్ కుమార్ బొమ్మకంటి, ఎడిటర్

సందేహాలకు 94404 55811 నంబర్‌ను సంప్రదించవచ్చు.


## రాష్ట్రాలు పెట్రో వ్యాట్ తగ్గించాలి

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచన

హైదరాబాద్, మార్చి 29 (ఈవార్తలు): అంతర్జాతీయంగా ధరలు పెరుగుతున్నప్పటికీ, సామాన్యులపై భారం మోపవద్దనే ఉద్దేశంతో కేంద్రం ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని, రాష్ట్రాలు కూడా తమ పరిధిలోని వ్యాట్‌ను తగ్గించి ప్రజలకు ఉపశమనం కలిగించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక సూచన చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ విదేశాల నుంచి ఇంధన సరఫరా సకాలంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దేశంలో ఇంధన నిల్వలపై వస్తున్న వదంతులను ఆయన ఖండించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధిస్తారంటూ సాగుతున్న ప్రచారాన్ని కూడా ఆయన తోసిపుచ్చారు. ఇంధన కొరత భయంతో పెట్రోల్ బంకులు, గ్యాస్ ఏజెన్సీల వద్ద క్యూ కట్టవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో మళ్లీ లాక్‌డౌన్ విధించే ప్రసక్తే లేదని, కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దానిని నమ్మవద్దని కోరారు. గతంలో కొన్ని కంపెనీలకు సరఫరాలో సాంకేతిక సమస్యలు తలెత్తిన మాట వాస్తవమేనని, అయితే ప్రస్తుతం ఆ సమస్యలు పూర్తిగా పరిష్కారమయ్యాయని వెల్లడించారు. ఇంధన సరఫరా వ్యవస్థ పూర్తిగా గాడిన పడిందని, ప్రజలు అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దని సూచించారు.

## ఫ్రీ బస్.. రూ.10,000 కోట్లు

### మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యం.. తెలంగాణ ఆడబిడ్డల గెలుపు: మంత్రి పొన్నం

హైదరాబాద్, మార్చి 29 (ఈవార్తలు): మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం రాష్ట్ర సామాజిక, ఆర్థిక ముఖచిత్రంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. మహిళా సాధికారత లక్ష్యంగా ప్రారంభమైన ఈ పథకం ద్వారా లబ్ధి పొందిన మహిళల రవాణా ఛార్జీల మొత్తం ఆదివారంతో రూ. 10,000 కోట్ల మార్కును చేరుకుందని తెలంగాణ ఆర్టీసీ అధికారికంగా ప్రకటించింది. 2023 డిసెంబర్ 9న పథకం ప్రారంభమైన నాటి నుంచి ఆదివారం వరకు (సుమారు 28 నెలల కాలంలో) రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 290 కోట్లకు పైగా జీరో (ఉచిత ప్రయాణం) టికెట్ల ను మహిళా ప్రయాణికులు వినియోగించుకున్నట్లు రవాణా శాఖ ఎండీ వై.నాగిరెడ్డి తెలిపారు. గతంలో రవాణా ఛార్జీల కోసం నెలకు సగటున రూ. 1,500 నుండి రూ. 2,500 వరకు వెచ్చించే సామాన్య, మధ్యతరగతి మహిళలు, విద్యార్థినులు, కూలీలు ఇప్పుడు ఆ మొత్తాన్ని పొదుపు చేసుకుంటున్నారని, ఈ పొదుపు మొత్తం రాష్ట్రవ్యాప్తంగా రూ. 10,000 కోట్లకు చేరడం మహిళల ఆర్థిక స్వావలంబనకు నిదర్శనంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. మహాలక్ష్మి అమలు తరువాత ఆర్టీసీ బస్సుల్లో మహిళా ప్రయాణికుల సంఖ్య అనూహ్యంగా పెరిగిందని, పథకం రాకముందు 40 శాతంగా ఉన్న మహిళల వాటా, ప్రస్తుతం 67 శాతానికి పైగా నమోదవుతోందని, ప్రతిరోజూ సగటున 35 లక్షల మందికి పైగా మహిళలు సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నట్లు ఎండీ వెల్లడించారు. మహిళలు ఉచితంగా ప్రయాణించిన టిక్కెట్ల విలువను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ రూపంలో ఆర్టీసీకి చెల్లిస్తోంది. తద్వారా ఆర్టీసీ ఆర్థిక బలోపేతం, సిబ్బంది జీతభత్యాలు, ఇతర నిర్వహణ ఖర్చులకు ఈ నిధులు కొంత వెసులుబాటును కల్గిస్తున్నాయని ఎండీ నాగిరెడ్డి స్పష్టం చేశారు. ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం ప్రారంభమైందని,ఆర్టీసీ లో మహాలక్ష్మి పథకం ప్రారంభమైన తర్వాత రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా అడుగులు పడుతున్నాయని రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. మహాలక్ష్మి ద్వారా ఇప్పటి వరకు దాదాపు 290 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకొని మహిళలు 10వేల కోట్లు ఆదా చేసుకున్న సందర్భంగా మహిళలకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనతి కాలంలోనే 290 కోట్ల ఉచిత ప్రయాణాలతో 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేసుకున్న మహిళా ప్రయాణికుల కోసం నిరంతరం కృషి చేస్తున్న టీజీఎస్ ఆర్టీసీ సిబ్బందికి మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలియజేశారు. మహాలక్ష్మి ద్వారా మహిళలు ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకొని నిత్యం ఆర్టీసీ బస్సుల్లో ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ఉచితంగా ప్రయాణం చేస్తూ ఆర్థిక అభివృద్ధి సాధిస్తున్నారన్నారు. మహిళలు చిన్న చిన్న గ్రామాల నుండి పట్టణాలకు వచ్చి ఉద్యోగాలు చేస్తున్నారని, గ్రామాల నుండి నాణ్యమైన వైద్యం కోసం హైదరాబాదులో చికిత్స చేసుకుంటున్నారని, కుటుంబంతో కలిసి దేవాలయాలకు వెళ్తున్నారని ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో మహిళలకు పెద్ద పీట వేస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

**త్వరలోనే స్మార్ట్ కార్డులు**

మహాలక్ష్మి పథకాన్ని మరింత సరళతరం చేసేందుకు, కచ్చితమైన గణాంకాల కోసం త్వరలో చిప్ ఆధారిత స్మార్ట్ కార్డుల వ్యవస్థను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఎండీ నాగిరెడ్డి చెప్పారు. ఆధార్ కార్డు చూపించాల్సిన అవసరం లేకుండానే స్మార్ట్ కార్డులు ద్వారా మహిళల ఉచిత ప్రయాణం చేసేందుకు ఈ విధానం ఎంతగానో దోహదపడనుందని, పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను ప్రవేశపెట్టడం జరుగుతోందని ఎండీ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర మహిళలకు గౌరవప్రదమైన, సురక్షితమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడంలో భాగస్వాములైనందుకు ౦+టా=జ గర్విస్తోందని సంస్థ వీసీ అండ్ ఎండీ శ్రీ వై.నాగిరెడ్డి గారు అన్నారు. ఈ పథకం విజయవంతానికి సహకరిస్తున్న ప్రయాణికులకు, నిధులు విడుదల చేస్తున్న ప్రభుత్వానికి సంస్థ తరపున కృతజ్ఞతలు చెప్పారు. ఈ పథకం పల్లెవెలుగు (3278), డిస్ట్రిక్ట్ ఎక్స్‌ప్రెస్ (2039), సిటీ ఆర్డినరీ (1829) మరియు సిటీ మెట్రో ఎక్స్ ప్రెస్ (1044) బస్సులలోని మొత్తం బస్సులలో 81% వర్తిస్తుందని వివరించారు. బాలికలు ఇతర ప్రాంతాలకు వెళ్లి ఉత్తమ, ఉన్నత విధ్యను అభ్యసించేందుకు బాలికలకు ఈ ఉచిత ప్రయాణం ఎంతో దోహదపడుతుందని, తెలంగాణలోని ప్రతి మహిళలకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా పది వేల కోట్ల రూపాయల రవాణా ఛార్జీలను ఆదా చేసుకోవడం ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలుస్తోందనిఅభివర్ణించారు. ఇది కేవలం ఉచిత ప్రయాణం కాదు, రాష్ట్ర ప్రగతిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంచే ఒక మహా యజ్ఞమని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం సహాయ, సహకారాలతో సంస్థ అభ్యున్నతి సాధ్యమవుతుందని, ప్రయాణికులు ప్రజా రవాణా వ్యవస్థను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు.



## వీధికుక్కలపై రేవంత్, మేనకాగాంధీ భేటీ

హైదరాబాద్, మార్చి 29 (ఈవార్తలు): కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నేత, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో వీధికుక్కల సంరక్షణ, గోవుల సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నియంత్రణ, గోశాలల నిర్వహణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు మేనకా గాంధీకి వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వీధికుక్కల స్టెరిలైజేషన్ కార్యక్రమ వివరాలను ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా గోవుల సంరక్షణకు ప్రభుత్వం ఇప్పటికే పటిష్ఠమైన ప్రణాళికలు రూపొందించిందని తెలిపారు. ఎన్.కె. పల్లిలో ఆధునిక వసతులతో విశాలమైన ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశామని వివరించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో, ముఖ్యంగా ఆలయాల సమీపంలో గోశాలలను నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల మేనకా గాంధీ సంతృప్తి వ్యక్తం చేసినట్లు సీఎం కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. జంతు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆమె ప్రశంసించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, శనివారం నగర పర్యటనలో భాగంగా మేనకా గాంధీ ఒక యానిమల్ అంబులెన్స్‌ను ప్రారంభించారు. అనంతరం బేగంబజార్‌లో నిర్మాణంలో ఉన్న మల్టీ స్పెషాలిటీ యానిమల్ ఆసుపత్రి పనులను పరిశీలించారు. 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తికానుండటంపై ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## పొంగులేటిని బర్తరఫ్ చేయాలి

### గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ నిరసన

హైదరాబాద్, మార్చి 29 (ఈవార్తలు): రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వచ్చిన అవినీతి, అక్రమ మైనింగ్ ఆరోపణల నేపథ్యంలో, ఆయనను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం నాడు అసెంబ్లీ సమీపంలోని గన్ పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన చేపట్టారు. అనంతరం ఈ అంశాన్ని శాసనసభలో కూడా ప్రస్తావించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, శాసనసభ ఉప నాయకుడు హరీశ్ రావు ఇతర ఎమ్మెల్యేలతో కలిసి ఈ నిరసనలో పాల్గొన్నారు. మంత్రి పొంగులేటి కుటుంబానికి చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీ అక్రమాలకు పాల్పడిందని ఆరోపిస్తూ, దీనిపై సభా సంఘం లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇదే విషయమై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు లేఖ రాశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ, ప్రభుత్వ ఆధారాలతోనే హరీశ్ రావు ఈ కుంభకోణాన్ని బయటపెట్టారని అన్నారు. ఇతర కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మంత్రి కుటుంబ సంస్థపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ కంపెనీతో మంత్రి భార్య, కుమారుడు, సోదరుడికి ప్రత్యక్ష సంబంధాలున్నాయని, 2020-22 మధ్య పొంగులేటి ఛైర్మన్‌గా ఉన్నారని కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మంత్రి పొంగులేటిని కాపాడే ప్రయత్నం చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఈ వ్యవహారంలో సీఎంకు కూడా ప్రమేయం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో గవర్నర్‌కు ఫిర్యాదు చేసి, ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళతామని హెచ్చరించారు.





## రమాదేవి కులకర్ణి 'గగ్గమ్మ' పుస్తకావిష్కరణ

కూకట్‌పల్లి, మార్చి 29 (ఈవార్తలు): తపస్వి మనోహరం అంతర్జాల మాస, వార పత్రిక, పబ్లికేషన్స్ సంస్థ ఐదవ వార్షికోత్సవ సంబరాలు కూకట్పల్లిలోని పుచ్చలపల్లి సుందరయ్య విజ్ఞాన్ భవన్ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత్రి, కవయిత్రి వ్యక్తిత్వ వికాస నిపుణులు, తపస్వి మనోహరిలో 'కాసేపు నాతో' శీర్షిక కాలమిస్ట్ రమాదేవి కులకర్ణి కథల సంపుటి 'గగ్గమ్మ ' పుస్తకావిష్కరణ ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్ట్ విపుల చతురల పూర్వ సంపాదకుడు చంద్రప్రతాప్ కంతేటి, ప్రముఖ కవి, నటుడు సాదనాల వెంకట స్వామి నాయుడు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత చంద్రశేఖర ఆజాద్, నిమ్మగడ్డ అవినాశ్ కార్తీక్, డైరెక్టర్స్ అఖిల, బుజ్జమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్‌ను దింపే పార్టీలోకి వెళ్తా

**జీవన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు**

హైదరాబాద్, మార్చి 29 (ఈవార్తలు): సీఎం రేవంత్ రెడ్డిని గద్దె దింపే పార్టీలోకి వెళ్తానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ పలు అంశాలపై స్పందించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మార్పు కావాలి, రేవంత్ రెడ్డి పోవాలి ఇదే తన ఆలోచనా విధానం అని జీవన్ రెడ్డి తేల్చి చెప్పారు. రేవంత్ రెడ్డి పోవడం ఎవరితో సాధ్యం అవుతుందో ఆలోచిద్దాం, ఆ పార్టీలోకి తాను వెళ్తాను అని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా నడుస్తోందన్నారు. అధిష్టానం జోక్యం అనేది ఎక్కడా కనిపించడం లేదన్నారు. 'ఎమ్మెల్యే సంజయ్ వెనకున్నది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే. నాకు ఈ పరిస్థితి రావడానికి కారణం కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం. మళ్లీ కాంగ్రెస్ లోకి వెళ్లడం అంటూ ఉండదు. కేసీఆర్ పట్ల నాకు గౌరవం ఉంది. బీజేపీ ఎంపీ అరవింద్ కుమార్ పట్ల అభిమానం ఉంది. నాకు కేసీఆర్, డీ శ్రీనివాస్ రెండు కుటుంబాలతోనూ అనుబంధం ఉంది. 2019లో అరవింద్ కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేయాలని నేను అనుకున్నా. దీని గురించి అరవింద్‌తో మాట్లాడాను కూడా. మీరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయండని కోరా. అయితే, అప్పుడు కాంగ్రెస్ గెలిచే పరిస్థితులు లేవని ఆయన బీజేపీ నుంచి బరిలోకి దిగారు' అని పేర్కొన్నారు.

## ఒంటిమిట్టకు టీటీడీ 85 వేల లడ్డూలు

తిరుమల, మార్చి 29 (ఈవార్తలు): ఏపీలోని కడప జిల్లాలోని ఒంటిమిట్టలో ఏప్రిల్ 1న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదాలను టీటీడీ తరలించింది. కల్యాణానికి హాజరయ్యే భక్తులకు పంపిణీ చేసేందుకు మొత్తం 85 వేల లడ్డూలను ఆదివారం ప్రత్యేకంగా ప్యాక్ చేసి ఒంటిమిట్టకు పంపించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో సుమారు 300 మంది శ్రీవారి సేవకులు పాల్గొన్నారు. తిరుమల ఎస్టేట్స్ ఆఫీసర్, డిప్యూటీ ఈఓ (పరకామణి) వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ ప్యాకింగ్ ప్రక్రియ మధ్యాహ్నం 1 గంట వరకు కొనసాగింది. దాదాపు 200 మందికి పైగా మహిళా సేవకులు, 100 మంది పురుష సేవకులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ సేవలో పాల్గొన్నారు. అనంతరం ఈ లడ్డూలను ప్రత్యేక వాహనాల్లో ఒంటిమిట్టకు తరలించారు. ఈ సందర్భంగా ఎస్టేట్స్ ఆఫీసర్ మాట్లాడుతూ.. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ రవిచంద్ర, అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్య చౌదరిల ఆదేశాల మేరకు కేవలం ఐదు గంటల్లోనే 85 వేల లడ్డూలను ప్యాక్ చేసి, ఒంటిమిట్టకు సకాలంలో చేరేలా ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ శ్రీవారి సేవాసదన్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ఎమోషనల్ డైలాగులతో న్యాయం జరగదు

**అమరావతి రైతులకు న్యాయం జరగాలి: విజయసాయిరెడ్డి**

విజయవాడ, మార్చి 29 (ఈవార్తలు): అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి ఏపీలోని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు గతంలో ఇస్తామన్న నివాస, వాణిజ్య ప్లాట్లతో పాటు, 2013 భూసేకరణ చట్టం ప్రకారం అదనంగా నష్టపరిహారం కూడా చెల్లించాలని కోరారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. "ఒక రైతుగా అడుగుతున్నా. నా అమరావతి రైతు సోదరుల కోసం అధికారపార్టీని అడుగుతున్నా. 2015లో ల్యాండ్ పూలింగ్‌కు భూములు ఇచ్చిన రైతుల్లో ఎవరైనా వారికి కేటాయించిన ప్లాట్‌లో ఇల్లు కట్టుకోగలిగారా? వారిలో ఏ ఒక్క రైతు అయినా వారికి ఇచ్చిన కమర్షియల్ స్థలంలో ఒక షాపింగ్ కాంప్లెక్స్ కట్టగలిగారా? ఈ 11 ఏళ్ళ కాలంలో వారికి కేవలం ఏడాదికి ఇంత అని నామమాత్రంగా డబ్బు ఇవ్వటం వల్ల కలిగిన లాభం ఏమిటి? రైతుల త్యాగాలు వెల కట్టలేనివి అని నిన్న శాసన సభలో పలువురు సభ్యులు చెప్పారు. ఈ ఎమోషనల్ డైలాగుల వల్ల రైతులకు న్యాయం జరగదు. భూములు ఇచ్చిన రైతులకు ఇప్పటికి అయినా ఇంతకు ముందు మీరు ఇస్తాం అన్న ఇళ్ల స్థలం, కమర్షియల్ స్థలం మాత్రమే కాకుండా, అదనంగా ఫెయిర్ కాంపిన్సేషన్ చట్టం 2013 ప్రకారం నష్ట పరిహారం ఇవ్వండి. అసైన్డ్ భూముల విషయంలో ఒరిజినల్ హక్కుదారులకే నష్ట పరిహారం ఇవ్వండి. అలాగే మరో విషయాన్ని కూడా అడుగుతున్నా, నిరుపేదలకు గత ప్రభుత్వం కేటాయించిన 50 వేల ఇళ్ల పట్టాలను మీరెందుకు రద్దు చేశారు? ఆ ప్లాట్లను ఆ నిరుపేదలకే తిరిగి ఇవ్వండి. ఒక వైపు లక్షల కోట్లతో రాజధాని కడతాం అంటున్నారు. మీరు కట్టండి కానీ, ఆ భూములు ఇచ్చిన రైతులకే న్యాయం చేయనట్టయితే, ఆ నిర్మించే భారీ భవనాల పునాదులు ఎవరి భూముల్లో నిర్మిస్తున్నారో వారికే సంతృప్తి, సంతోషం కలిగించనట్టయితేరాజధాని వల్ల ఏ ధనికులకి, బూర్జువాలకి లాభం కలుగుతుందో ప్రజలు కూడా ఆలోచన చేస్తారని మీరు కూడా గమనించండి" అంటూ విజయసాయిరెడ్డి తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# హిందూ ధర్మాన్ని మరువొద్దు

## భారతీయ సంస్కృతిని కాపాడుకోవాలి

## పిల్లలకు ధర్మాన్ని, సంస్కారాన్ని నేర్పాలి

**వక్తలు పిట్ల కృష్ణ మహరాజ్,**

**ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్**

**గొట్టుముక్కలలో విజయవంతమైన హిందూ సమ్మేళనం**



మాక్లూర్, మార్చి 29 (ఈవార్తలు): ప్రజలంతా హిందూ ధర్మాన్ని మరువొద్దని, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని మల్లారం లింగేశ్వర గుట్ట వ్యవస్థాపకులు పిట్ల కృష్ణ మహరాజ్, ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలంలోని గొట్టుముక్కల గ్రామంలో హిందూ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన వక్తలు మాట్లాడుతూ మన దేశం వసుదైవ కుటుంబమని, అంతా రాముని బాటలో నడవాలన్నారు. భారతదేశంలో ఉన్నవారంతా హిందువులేనని, హిందుత్వం మన జీవన విధానమని పేర్కొన్నారు. పిల్లలకు నిస్వార్థం, దానగుణం, దయ నేర్పాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. పిల్లలు దారి తప్పకుండా సరైన మార్గంలో నడిచేలా చూడాలన్నారు. లవ్ జీహాద్ వంటి వాటి వైపు మరలకుండా జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఝాన్సీ లక్ష్మీబాయి, రుద్రమదేవి, దుర్గాదేవి, ఛత్రపతి శివాజీ మహారాజ్ తదితరులు చూపిన మార్గంలో నడవాలన్నారు. సెల్ ఫోన్, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు. తల్లిదండ్రులను ప్రేమించాలని, అత్తామామలను గౌరవించాలన్నారు. హిందూ ధర్మం కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలన్నారు. కులాల పేరిట దూరం కాకుండా, మనమంతా ఒక్కటేనని భావన కలిగి ధర్మాన్ని కాపాడుకోవాలన్నారు. కొందరు పాశ్చాత్య పోకడలకు వెళ్లి దాంపత్య జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటున్నారని, అలా కాకుండా వివాహ బంధంలో సీతారాముల మార్గంలో నడిచేలా తీర్చిదిద్దాలని సూచించారు. పిల్లలను ఆధ్యాత్మికతవైపు అడుగులు వేసేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు జడ్పీహెచ్ఎస్ గొట్టుముక్కల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అనంతరం హిందూ సమ్మేళన కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన వారికి నిర్వాహకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ గ్రామ వికాస్ జిల్లా ప్రముఖ్ ధాత్రిక పాండు రంగారావు, హిందూ సమ్మేళన నిర్వహణ సమితి అధ్యక్షులు బచ్చు రమేశ్, ప్రధాన కార్యదర్శి యాట గంగాధర్, చుట్టు పక్కల గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మంత్రులకేనా నిధులు?

## ఎమ్మెల్యేలకు అభివృద్ధి దారులేవి?.. బిల్లుల కోసం సీఎం చుట్టూ తిరగాలా?.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 29 (ఈవార్తలు): 'నా నియోజకవర్గం మునుగోడు ప్రజల సమస్యలపై ప్రశ్నించకపోతే నేను ఈ ఎమ్మెల్యే పదవిలో ఉ ండటానికి అనర్హుడ'నని భావించాల్సి వస్తుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రభుత్వం తీరుపై అసహనం వెళ్లగక్కారు. ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నారని, ఏం వచ్చినా ఆ జిల్లాకు, వారికే పోతున్నాయని బయట టాక్ నడుస్తుందని, మంత్రులు, సీఎం నియోజకవర్గంలో కాంట్రాక్టులకు బిల్లులు వస్తున్నాయని, ఎమ్మెల్యేల నియోజకవర్గంలో పనులకు బిల్లులు రాకపోవడం బాధకరం అన్నారు. ఎమ్మెల్యేలతోనే ప్రభుత్వం ఏర్పడిందని, బిల్లుల కోసం మంత్రులు, సీఎం చుట్టు ఎమ్మెల్యేలు తిరగాల్సి రావడం బాధగా ఉందని అసంతృప్తి వెళ్లగక్కారు. ముందుగా ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టుల పనులకు నిధులు ఖర్చు పెట్టాలన్నారు. మునుగోడు నియోజకవర్గంలోని విద్య, వైద్యం, రోడ్లు, సాగుతాగునీటి ప్రాజెక్టులకు నిధులివ్వాలని కోరారు. తెలంగాణ ప్రజలు ఆకలినైనా తట్టుకుంటారుగాని ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తే సహించబోరని రాజగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. సొంత పార్టీనే తెలంగాణ కోసం ఎదురించి పోరాడానన్నారు. మాకు ఓటేసి గెలిపించిన ప్రజలకు నాకు న్యాయం చేయాల్సిన బాధ్యత నాపై ఉంటుందన్నారు. సీఎంకు కొడంగల్ అభివృద్ధి ఎంతనో.. నాకు మునుగోడు అభివృద్ధి అంతే అన్నారు. మంత్రి ఉత్తమ్ నియోజకవర్గంలో ఎకరానికొక లిఫ్టు , 5వేల ఎకరాలకొక లిఫ్టు పెడుతున్నారని, మాకు కాలువలు, రిజర్వాయర్లు, చెరువు, కుంట కూడా దిక్కులేదన్నారు. నన్ను ఎన్నుకునే ప్రజలకు ఏం చెప్పాలంటూ వాపోయారు. నాకు మాట్లాడటం చేతకాకనా? ..మీలాగ ప్రలోభాలకు, బెదిరింపులకు లొంగే వ్యకిని కానని..మా ప్రభుత్వం ఉండికూడా నా ప్రాంత ప్రజలకు అన్యాయం జరుగుతుంటే మాట్లాడకపోతే అది నేరం అని చెప్పుకొచ్చారు. ఒకవేళ నా ప్రాంత ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు ఈ పదవిలో ఉ ండటానికి అనర్హుడనని తేల్చి చెప్పారు. రెండున్నరేళ్లుగా ఇదే అంశాలపై బాధపడుతున్నానని, ఈరోజు మాట్లాడుతున్నానన్నారు. తెలంగాణ ప్రజాప్రభుత్వం ప్రాంతాల వారిగా, నియోజకవర్గాల వారిగా వివక్ష చూపకుండా ప్రాధాన్యతను అనుసరించి వెనుకబడిన



ప్రాంతాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో విద్య, వైద్య రంగాలతో పాటు అన్ని రంగాలను విధ్వంసం చేశారని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. నియంత మాదిరిగా చేసిన కేసీఆర్ ప్రభుత్వం చేసిన నిర్ణయాలతో రాష్ట్రాన్ని ఆర్థికంగా, అన్ని రకాలుగా సంక్షోభంలోకి నెట్టారన్నారు. బీఆర్ఎస్ అప్పుల భారం కాంగ్రెస్ ప్రభుత్వానికి ముళ్ల కిరిటంలా మారిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యావ్యవస్థ బలోపేతం కోసం సంస్కరణలు చేస్తుండటం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీస వసతులు లేవని దీనిపై దృష్టి పెట్టాలని కోరారు. తుమ్మడి హట్టి వద్ద కట్టాల్సిన ప్రాణహిత చేవెళ్లను ప్రాజెక్టును మేడిగడ్డ వద్ద కాళేశ్వరం ప్రాజెక్టుగా మార్చి చేసిన నిర్వాకం అందరికి తెలిసిందేనన్నారు. లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా ఒక్క ఎకరాకు కూడా నీరందించలేదన్నారు. పాలమూరు రంగారెడ్డిని ప్రాజెక్టును కేసీఆర్ డిండీ లిఫ్టు ఇరిగేషన్ స్కీమ్ గా మార్చి రెండున్నరేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి.. ఆర్అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయకుండా రూ.5వేల కోట్లతో ముందుగా రిజర్వాయర్లు కట్టారన్నారు. ఇప్పటిదాక ఎక్కడి నుంచి వాటికి నీళ్లు తీసుకరావాలో నిర్ణయించలేదన్నారు. హెడ్ వర్క్ పనులు, కాల్వల పనులు కాలేదని, కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వక ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయాయన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును లక్ష కోట్లతో మూడేళ్లలో పూర్తి చేశారని, పాలమూరు రంగారెడ్డిని మాత్రం ఇప్పటిదాక పూర్తి చేయలేదని రాజగోపాల్ రెడ్డి విమర్శించారు. పాలమూరు, నల్లగొండ, మునుగోడు, దేవరకొండ ప్రజలు తెలంగాణ ఉద్యమం చేయలేదా... ఈ ప్రాంత ప్రజల పట్ల, ప్రాజెక్టుల పట్ల ఎందుకు ప్రభుత్వాలు వివక్ష ప్రదర్శిస్తున్నాయని ప్రశ్నించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మునుగోడు నియోజవర్గ ప్రాజెక్టులు పూర్తి చేయడంతో శ్రద్ధ చూపాలని కోరారు. డిండి లిఫ్టు ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ఈ రోజు ఆగిపోయి ఉ న్నాయన్నారు. ఉదయం సముద్రం రిజర్వాయర్ పూర్తయినా..కాలువలు, భూసేకరణ పనులు చేయక నీరందించే మార్గం లేకుండా పోయిందని, అసంపూర్తి పనులు పూర్తి చేయించి లక్ష ఎకరాలకు నీరివ్వాలని కోరారు. ఉదయ సముద్రం ప్రాజెక్టును ఏ కేటగిరిలో పెట్టాలన్నారు. హ్యామ్ రోడ్ల కనెక్టివిటీ విషయంలో జాగ్రత్తగా నిర్వహించాల్సి ఉందని, ఎక్కడా అవసరమైన భూసేకరణ చేయకుండా..బ్లాక్ స్పాట్ లను గుర్తించకుండా వేలకోట్లతో రోడ్లు నిర్మించడం ఎలా చేస్తారని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.. రోడ్ల నిర్వాసితులు పనులకు అడ్డుపడే అవకాశం ఉందన్నారు. 100శాతం భద్రతా ప్రమాణాలు ఖరారుచేశాకే టెండర్లు ఖరారు చేయాలని, రోడ్ల పనుల పర్యవేక్షణకు థర్డ్ పార్టీ ఇండిపెండెంట్ ఇంజనీరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. హ్యామ్ రోడ్ల పనుల్లో జాగ్రత్తగా లేకపోతే కాంట్రాక్టర్లు ఎక్సెస్ పనులతో వేలకోట్లు అధిక బిల్లులు కోరే అవకాశం ఉందని, దేశంలో హ్యామ్ రోడ్ల వ్యవస్థ విజయవంతమైన చరిత్ర లేదని, మంత్రి వెంకట్ రెడ్డి దీనిపై దృష్టి పెట్టాలని కోరారు. రాజగోపాల్ రెడ్డి లేవనెత్తిన అంశాలపై ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ...ప్రాధాన్యత మేరకు పెండింగ్ ప్రాజెక్టు పనులు జరిపిస్తున్నామని, ఉదయ సముద్రం ప్రాజెక్టు పెండింగ్ బిల్లులు చెల్లించి పనులు కొనసాగేలా చూస్తున్నామని తెలిపారు. పెండింగ్ ప్రాజెక్టుల భూసేకరణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 2వరకు రూ.5వేల కోట్లు విడుదల చేస్తామని తెలిపారు. ఎస్ఎల్బీసీ సొరంగం పనులు కూడా ముందుకు తీసుకెలుతూ నల్లగొండ జిల్లాకు నీరందించే లక్ష్యంతో సాగుతున్నామన్నారు. కృష్ణా ప్రాజెక్టులన్నింటిపై కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, మా ప్రభుత్వంలో రెండున్నరేళ్లలో వాటిన్నింటిని ప్రాధాన్యతల వారీగా పూర్తి చేయిస్తామని స్పష్టం చేశారు.

## అమిత్‌షాతో వెంకయ్య భేటీ

**అమరావతి బిల్లుపై కీలక చర్చ!**


న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే ప్రక్రియ వేగవంతమైంది. ఈ అంశంపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు మరోసారి కీలక చొరవ తీసుకున్నారు. ఆదివారం ఆయన ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో ప్రత్యేకంగా సంప్రదింపులు జరిపారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే అమరావతి బిల్లుకు మోక్షం కలిగించేలా ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టానికి సవరణ చేయాలని ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు గట్టిగా కోరారు. రాజధాని విషయంలో భవిష్యత్తులో ఎలాంటి సందిగ్ధతకు తావులేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని వెంకయ్య నాయుడు నొక్కిచెప్పారు. అమరావతికి చట్టపరమైన రక్షణ కల్పించడం ద్వారానే ఇది సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రభుత్వాలు మారినా రాజధానిని మార్చే ప్రసక్తే ఉ ండదని, తద్వారా రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు, పెట్టుబడిదారులకు పూర్తిస్థాయి భరోసా లభిస్తుందని అమిత్ షాకు వివరించారు. వెంకయ్య నాయుడు ప్రతిపాదనలకు అమిత్ షా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. అమరావతి బిల్లుకు సంబంధించిన ముసాయిదాపై న్యాయశాఖ ఇప్పటికే తన కసరత్తు పూర్తి చేసిందని, త్వరలోనే దీనిని తుది నిర్ణయం కోసం కేంద్ర కేబినెట్ ముందుకు తీసుకువస్తామని అమిత్ షా హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో పోలవరం నిధులు, విభజన హామీల అమలు వంటి ఇతర రాష్ట్ర ప్రయోజనాలపైనా చర్చ జరిగినట్లు సమాచారం.

## యూరియా నీరు తాగి 20 గొర్రెలు మృతి

**ఏపీలోని కల్యాణదుర్గంలో తీవ్ర విషాదం**

అనంతపురం, మార్చి 29 (ఈవార్తలు): ఏపీలోని అనంతపురం జిల్లా కళ్యాణ దుర్గంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఓ కాపరికి చెందిన 20 గొర్రెలు కలుషిత నీరు తాగి మృత్యువాత పడ్డాయి. ఈ ఘటనతో ఆ కాపరి జీవనోపాధిని కోల్పోయి కన్నీరుమున్నీరవుతున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. కళ్యాణదుర్గం మున్సిపాలిటీ పరిధిలోని ముదిగల్లు గ్రామానికి చెందిన ఓబుళపతి అనే కాపరి, రోజూ మాదిరిగానే నిన్న తన 65 గొర్రెలను మేత కోసం గ్రామ సమీపంలోకి తీసుకెళ్లారు. మధ్యాహ్నం సమయంలో గొర్రెలు దాహంతో సమీపంలోని ఓ వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లాయి. అక్కడ యూరియా కలిపి ఉన్న నీటిని తాగడంతో అస్వస్థతకు గురయ్యాయి. ఆ నీరు తాగిన కాసేపటికే గొర్రెలు ఒక్కొక్కటిగా కుప్పకూలిపోయాయి. తన కళ్ల ముందే 20 గొర్రెలు చనిపోయాయని కాపరి ఓబుళపతి ఆవేదన వ్యక్తం చేశారు. దీనివల్ల తనకు సుమారు రూ.2.10 లక్షల నష్టం వాటిల్లిందని వాపోయారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తనకు వెంటనే పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. సమాచారం అందుకున్న పశు సంవర్ధక శాఖ ఏడీ కిరణ్‌కుమార్‌రెడ్డి, సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతిచెందిన గొర్రెలను పరిశీలించి, మిగిలిన గొర్రెలకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు.

## ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు



అమరావతి, మార్చి 29 (ఈవార్తలు): తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా శ్రేణులు పండుగలా జరుపుకుంటున్నాయి. ఈ సందర్భంగా మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాల్గొన్నారు. పార్టీ భారీ జెండాను ఆవిష్కరించి, వేడుకలను లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం, పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, దివంగత ఎన్టీ రామారావు విగ్రహానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, ఇతర ముఖ్య నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన కార్యకర్తలను చంద్రబాబు పేరుపేరునా పలకరించి, వారిలో ఉత్సాహం నింపారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు పాల్గొన్నారు. వేదికపై ఉన్న ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన తర్వాత, పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను వేదికపైకి ఆహ్వానించి, వారితో కలిసి ఆశీనులవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కేవలం పార్టీ కార్యాలయంలోనే కాకుండా, రాష్ట్రంలోని ప్రతీ గ్రామంలోనూ టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకుంటున్నాయి. పార్టీ జెండాలు ఎగురవేసి, మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని పంచుకుంటున్నారు. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ, నేడు 44 ఏళ్లు పూర్తి చేసుకోవడంతో ఏపీ పసుపుమయంగా మారింది.

# బొర్ర పెరుగుతోంది!

## పొట్ట దగ్గర భారీగా కొవ్వు.. కేంద్రం హెచ్చరికలు

న్యూఢిల్లీ: శరీరం మొత్తం ఉండే ఊబకాయం కంటే పొట్ట చుట్టూ పేరుకుపోయే కొవ్వు (సెంట్రల్ ఒబెసిటీ) అత్యంత ప్రమాదకరమని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హెచ్చరించారు. ముఖ్యంగా భారతీయుల విషయంలో ఇది మరింత ఆందోళన కలిగించే అంశమని, పైకి సన్నగా కనిపించే వారిలోనూ హానికరమైన కొవ్వు ఉండే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రముఖ కార్డియాలజిస్ట్ హెచ్.కె. చోప్రా సంపాదకత్వంలో వెలువడిన 'అడ్వాన్సెస్ ఇన్ ఒబెసిటీ అండ్ లిపిడ్ మేనేజ్‌మెంట్ ఇన్ సీవీడీ' అనే వైద్య పుస్తకావిష్కరణ కార్యక్రమంలో మంత్రి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పొట్ట దగ్గర కొవ్వు పేరుకుపోవడం వల్ల మధుమేహం (డయాబెటిస్), అధిక రక్తపోటు (హైపర్‌టెన్షన్), గుండె సంబంధిత వ్యాధులు, ఫ్యాటీ లివర్ వంటి తీవ్రమైన అనారోగ్య సమస్యలు వస్తాయని వివరించారు. భారతీయుల శరీర నిర్మాణం కారణంగా ఈ ముప్పు మరింత ఎక్కువగా ఉందని తెలిపారు. మారుతున్న జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గడం వంటి కారణాలతో మెటబాలిక్ సమస్యలు పెరుగుతున్నాయని జితేంద్ర సింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. దీనివల్ల యువతలోనూ టైప్-2 డయాబెటిస్, గుండె జబ్బులు పెరిగిపోతున్నాయని అన్నారు. అదే సమయంలో, శాస్త్రీయత లేని తీవ్రమైన వ్యాయామ పద్ధతులు కూడా ఆరోగ్యానికి హానికరమని, సరైన విశ్రాంతి లేకుండా అధిక శ్రమ చేయడం మంచిది కాదని సూచించారు. సమతుల్య జీవనం, తగినంత నిద్ర, నిపుణుల సలహాలతో ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో ముఖ్యమని మంత్రి నొక్కిచెప్పారు. ఆరోగ్యకరమైన జీవనశైలిపై ప్రధాని నరేంద్ర మోదీ ఇస్తున్న పిలుపును కూడా ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఊబకాయం, లిపిడ్ సమస్యల నిర్వహణలో ఆధునిక చికిత్సలు, డిజిటల్ టూల్స్ వినియోగంపై ఈ పుస్తకం దృష్టి సారించిందని ఆయన అభినందించారు.





# గల్ఫ్ దాటిన భారత నౌకలు



దుబాయ్: గల్ఫ్ ప్రాంతం నుంచి రెండు భారీ ఎల్పీజీ క్యారియర్లు సురక్షితంగా భారత్ తీరం వైపు ప్రయాణిస్తున్నాయి. బీడబ్ల్యూ టీవైఆర్, బీడబ్ల్యూ ఈఎల్‌ఎమ్ అనే ఈ నౌకల్లో సుమారు 94,000 మెట్రిక్ టన్నుల ఎల్పీజీ ఉంది. ఈ మేరకు ఆదివారం కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, బీడబ్ల్యూ టీవైఆర్ నౌక మార్చి 31న ముంబైకి, బీడబ్ల్యూ ఈఎల్‌ఎమ్ నౌక ఏప్రిల్ 1న న్యూ మంగళూరుకు చేరుకోనున్నాయి. గల్ఫ్ ప్రాంతంలో పనిచేస్తున్న భారత నౌకలు, నావికుల భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, గత 24 గంటల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. ప్రస్తుతం పశ్చిమ పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 18 భారత నౌకలు, 485 మంది భారత నావికులు ఉన్నట్లు తెలిపింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీ షిప్పింగ్), నౌకల యజమానులు, భారత రాయబార కార్యాలయాలతో కలిసి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఇందుకోసం ఏర్పాటు చేసిన డీజీ షిప్పింగ్ కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తోందని, ఇప్పటివరకు 942 మంది నావికులను సురక్షితంగా స్వదేశానికి తరలించడంలో సహాయపడిందని పేర్కొంది. గత 24 గంటల్లో నలుగురు నావికులను తరలించినట్టు తెలిపింది. భారత్‌లోని అన్ని ఓడరేవుల్లో కార్యకలాపాలు సాధారణంగానే కొనసాగుతున్నాయని, ఎక్కడా రద్దీ లేదని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. విదేశాంగ శాఖ, ఇతర సముద్రయాన భాగస్వాములతో కలిసి నావికుల సంక్షేమం, నిరంతరాయ సముద్ర కార్యకలాపాల కోసం కృషి చేస్తున్నట్లు తెలిపింది. గల్ఫ్, పశ్చిమాసియా ప్రాంతంలోని భారతీయుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సహాయం కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, 24/7 హెల్ప్‌లైన్‌లు పనిచేస్తున్నాయని విదేశాంగ శాఖ వివరించింది.

## నా ప్రసన్నం కోసం సౌదీ యువరాజు: ట్రంప్

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ తనను ప్రసన్నం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు. ఫ్లోరిడాలో జరిగిన ఓ పెట్టుబడిదారుల సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తన అధ్యక్షతన అమెరికా ఇంత బలంగా ఎదుగుతుందని సౌదీ యువరాజు ఊహించలేదని ట్రంప్ అన్నారు. "ఏడాది క్రితం మీది చచ్చిన దేశం, ఇప్పుడు ప్రపంచంలోనే హాటెస్ట్ కంట్రీ అని ఆయన (సల్మాన్) నాతో అన్నారు" అని ట్రంప్ పేర్కొన్నారు. "నేను మరో ఓడిపోయిన అమెరికా అధ్యక్షుడిలా ఉంటానని ఆయన అనుకున్నారు. కానీ ఇప్పుడు నాకు మర్యాద ఇవ్వాల్సి వస్తోంది" అంటూ ఎద్దేవా చేశారు. అయితే, వెంటనే స్వరం మార్చిన ట్రంప్.. సౌదీ యువరాజును "అద్భుతమైన వ్యక్తి", "యోధుడు" అని కొనియాడారు. ఇరాన్‌పై యుద్ధంలో అమెరికాకు సౌదీ అరేబియాతో పాటు ఇతర గల్ఫ్ దేశాలు మద్దతుగా నిలిచాయని ప్రశంసించారు. సౌదీ అరేబియా, ఖతార్, యూఏఈ, బహ్రెయిన్, కువైట్ మనతో కలిసి పోరాడాయని గుర్తుచేశారు. అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధం ప్రారంభమై నెల రోజులు పూర్తయిన నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇరాన్‌తో భవిష్యత్తులో కుదుర్చుకునే ఏ ఒప్పందమైనా ఆ దేశ క్షిపణి, డ్రోన్ సామర్థ్యాలను శాశ్వతంగా నిరోధించాలని గల్ఫ్ దేశాలు అమెరికాపై ఒత్తిడి తెస్తున్నాయి. ఇంధన సరఫరాలను ఇరాన్ మళ్లీ ఆయుధంగా వాడకుండా చూడాలని కోరుతున్నాయి. కాగా, ఫిబ్రవరి 28న ప్రారంభమైన ఈ యుద్ధం డజనుకు పైగా దేశాల్లో ప్రభావం చూపుతోంది. ఈ ఘర్షణల్లో ఇప్పటివరకు ఇరాన్‌లో 1,900 మందితో సహా మొత్తం 4,500 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని 'ది ఇండిపెండెంట్' నివేదించింది.

## రంగంలోకి 3,500 మంది అమెరికన్ మెరైన్లు

వాషింగ్టన్: ఇరాన్‌తో యుద్ధ వాతావరణం తీవ్రమవుతున్న నేపథ్యంలో అమెరికా కీలక చర్యలు చేపట్టింది. పశ్చిమాసియాలో తన సైనిక శక్తిని గణనీయంగా పెంచుతూ 3,500 మంది మెరైన్లు, నావికులతో కూడిన ఓ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను మోహరించింది. ఈ బలగాలు మార్చి 27న పశ్చిమాసియాకు చేరుకున్నాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంటకామ్) ఒక ప్రకటనలో ధ్రువీకరించింది. యూఎస్ఎస్ ట్రిపోలీ యుద్ధనౌకపై ఈ బలగాలు సెంటకామ్ బాధ్యతలు నిర్వర్తించే ప్రాంతానికి వచ్చాయని తెలిపింది. ఈ బృందంలో దాదాపు 3,500 మంది సైనికులతో పాటు, రవాణా, ఫైటర్ విమానాలు, దాడులకు అవసరమైన ఇతర యుద్ధ సామాగ్రి కూడా ఉన్నాయి. సముద్రం నుంచి, నేలపై నుంచి ఏకకాలంలో దాడులు చేయగల సామర్థ్యం ఈ బలగాలకు ఉంది. వ్యూహాత్మక ప్రాంతాలను స్వాధీనం చేసుకోవడం, పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, తీరప్రాంత లక్ష్యాలపై దాడులు చేయడం వంటి వేగవంతమైన ఆపరేషన్ల కోసం ఈ తరహా యూనిట్లను ఉపయోగిస్తారు. ఇదిలా ఉండగా, మధ్యప్రాచ్యానికి మరో 10,000 మంది సైనికులను పంపే ప్రతిపాదనను పెంటగాన్ పరిశీలిస్తున్నట్లు సమాచారం.

# యూత్ కోసం విజయ్ స్పెషల్ అజెండా

చెన్నై: తమిళనాడు రాజకీయాల్లో తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమైన నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్, యువతనే లక్ష్యంగా చేసుకుని కీలకమైన అడుగులు వేస్తున్నారు. ఆదివారం నుంగంబాక్కంలో జరిగిన ఓ కార్యక్రమంలో, రాష్ట్ర యువత భవిష్యత్తును మార్చేందుకు ఉద్దేశించిన 10 పాయింట్ల సమగ్ర యూత్ అజెండాను ఆయన ఆవిష్కరించారు. తాము అధికారంలోకి వస్తే ఈ హామీలను కచ్చితంగా అమలు చేస్తామని, ఇవి కేవలం వాగ్దానాలు కావని, ఒక 'గ్యారెంటీ' అని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ.. "ఇది కేవలం ఒక హామీ కాదు, ఇది టీవీకే గ్యారెంటీ... మీ సోదరుడు విజయ్ గ్యారెంటీ" అని యువతతో నేరుగా సామాజిక ఒప్పందం చేసుకుంటున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్యపై స్పందిస్తూ, విద్య, ఉపాధి, పాలన సంస్కరణలే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల కోసం 'తమిళనాడు రిక్రూట్‌మెంట్ అకౌంటబిలిటీ అండ్ ట్రాన్స్‌పరెన్సీ యాక్ట్' తీసుకొస్తామని విజయ్ తెలిపారు. దీని ద్వారా ప్రతి ఏటా ఉద్యోగాల భర్తీకి ఒక స్థిరమైన క్యాలెండర్ విడుదల చేసి, ఏడాదిలోగా నియామక ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు, 25 ఏళ్లు పైబడిన పట్టభద్రులకు నెలకు రూ. 4,000, డిప్లొమా, ఐటీఐ పూర్తి చేసినవారికి రూ. 2,500 చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని హామీ ఇచ్చారు. ఉన్నత చదువులకు ఆర్థిక ఇబ్బందులు అడ్డంకి కాకూడదనే లక్ష్యంతో 'ఎడ్యుకేషన్ గ్యారెంటీ స్కీమ్' కింద రూ. 20 లక్షల వరకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రుణాలు అందిస్తామన్నారు. అలాగే, ఏటా ఐదు లక్షల మంది యువతకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి, గ్రాడ్యుయేట్లకు రూ. 10,000, డిప్లొమా హోల్డర్లకు రూ. 8,000 స్టైఫండ్ ఇస్తామని చెప్పారు. యువతలో వ్యవస్థాపకతను ప్రోత్సహించేందుకు రూ. 25 లక్షల వరకు రహిత రుణాలు అందిస్తామన్నారు. అలాగే, కనీసం 75% స్థానికులకు ఉద్యోగాలు కల్పించే కంపెనీలను ప్రోత్సహించడానికి "తమిళ్ ఎంప్లాయ్‌మెంట్ క్రెడిట్ సిస్టమ్" ప్రవేశపెడతామని తెలిపారు. "మత్తుపదార్థాల రహిత తమిళనాడు"ను నిర్మించడం తమ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని విజయ్ స్పష్టం చేశారు. ఇందుకోసం కఠినమైన చట్టాలు తీసుకురావడంతో పాటు, పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ-డ్రగ్ క్లబ్స్ ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా స్థానిక సంస్థల్లో 'చీఫ్ మినిస్టర్స్ పీపుల్ సర్వీస్ అసోసియేట్స్'గా యువతను నియమించి, వారికి నెలకు రూ. 18,000 గౌరవ వేతనం ఇస్తామన్నారు. విధాన రూపకల్పనలో యువత భాగస్వామ్యం కోసం 'యూత్ అడ్వైజరీ కౌన్సిల్' ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. వీటితో పాటు,



1.5 లక్షల మంది యువతకు 'క్రియేటర్-ప్రెన్యూర్' కార్యక్రమం కింద మూలధనం, రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రత్యేక పాఠశాలల ఏర్పాటు వంటివి తన అజెండాలో ఉన్నాయని విజయ్ వివరించారు. ఈ ప్రకటనలన్నీ తమిళనాడు యువత భవిష్యత్తును సురక్షితం చేయడానికేనని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ యువత కేంద్రంగానే రాజకీయాలు చేస్తుందని విజయ్ స్పష్టం చేశారు.

# డీఎంకే 'సూపర్ స్టార్' మేనిఫెస్టో

## ఓటర్లపై హామీల వర్షం

చెన్నై: తమిళనాడులో 2026 అసెంబ్లీ ఎన్నికల సమరం అధికారికంగా మొదలైంది. అధికార డీఎంకే పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసి రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ ఆదివారం చెన్నైలోని పార్టీ ప్రధాన కార్యాలయం 'అన్నా అరివళయం'లో ఈ మేనిఫెస్టోను ఆవిష్కరించారు. ఈ మేనిఫెస్టోను ఒక 'సూపర్ స్టార్'గా అభివర్ణించిన ఆయన, ఇది తమ పార్టీకి ఘన విజయాన్ని అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ మేనిఫెస్టోలో మహిళా ఓటర్లను ఆకట్టుకునేందుకు పలు కీలక పథకాలను ప్రకటించారు. ముఖ్యంగా, ఆదాయపు పన్ను పరిధిలోకి రాని కుటుంబాల్లోని మహిళలకు 'ఇల్లతరసి' పథకం కింద గృహోపకరణాలు కొనుగోలు చేసేందుకు రూ. 8,000 విలువైన వన్‌టైమ్ కూపన్ అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, ప్రస్తుతం మహిళా కుటుంబ పెద్దలకు ఇస్తున్న రూ. 1,000 నెలసరి ఆర్థిక సాయాన్ని రూ. 2,000కు పెంచుతామని ప్రకటించారు. రైతు సంక్షేమానికి కూడా డీఎంకే



పెద్దపీట వేసింది. వరి క్వింటాల్ మద్దతు ధరను రూ. 3,500కు, చెరకు టన్ను ధరను రూ. 4,500కు పెంచుతామని హామీ ఇచ్చింది. వ్యవసాయానికి మీటర్లు లేని ఆధునిక పంపుసెట్లను ఉచితంగా అందిస్తామని తెలిపింది. ఇక సామాజిక భద్రతలో భాగంగా, వృద్ధులు, వితంతువుల పెన్షన్‌ను నెలకు రూ. 2,000కు, దివ్యాంగుల పెన్షన్‌ను రూ. 2,500కు పెంచుతామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. యువత, విద్యార్థుల కోసం కూడా ఆకర్షణీయమైన హామీలు ఇచ్చారు. ప్రస్తుతం 1 నుంచి 5వ తరగతి వరకు అమలవుతున్న ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని 8వ తరగతి వరకు విస్తరిస్తామని తెలిపారు. ఉన్నత విద్య అభ్యసించే 35 లక్షల మంది విద్యార్థులకు ఉచిత ల్యాప్‌టాప్‌లు పంపిణీ చేస్తామని వాగ్దానం చేశారు. ఆరోగ్య రంగంలో, ముఖ్యమంత్రి ఆరోగ్య బీమా పథకం కింద బీమా కవరేజీని రూ. 10 లక్షలకు పెంచడంతో పాటు, పథకానికి అర్హత ఆదాయ పరిమితిని ఏడాదికి రూ. 5 లక్షలకు పెంచుతామని ప్రకటించారు. ఐదేళ్లలో 'కలైంజర్ కనవు ఇల్లం' పథకం ద్వారా 10 లక్షల కొత్త ఇళ్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ, "సాధారణంగా ఎన్నికల్లో డీఎంకే మేనిఫెస్టో హీరో అయితే, ఈసారి మా 'ద్రావిడ మోడల్ 2.0' మేనిఫెస్టో ఒక సూపర్ స్టార్" అని వ్యాఖ్యానించారు. అయితే, ఈ మేనిఫెస్టోపై ప్రతిపక్ష పీఎంకే స్పందిస్తూ, 2021లో ఇచ్చిన 505 హామీల్లో 439 నెరవేర్చలేదని, వాటినే కొత్త మేనిఫెస్టోగా ప్రకటించి ఉండాల్సిందని విమర్శించింది. తమిళనాడులో ఏప్రిల్ 23న పోలింగ్ జరగనుండగా, మే 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## ఆస్ట్రేలియాలో ఉచిత ప్రయాణం

### ఇంధన సంక్షోభం వేళ ఆస్ట్రేలియా రాష్ట్రాల ఆఫర్

సిడ్నీ: ఇరాన్ యుద్ధం కారణంగా పెరిగిన ఇంధన ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు ఆస్ట్రేలియాలోని రెండు రాష్ట్రాలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. విక్టోరియా, టాస్మానియా రాష్ట్రాలు తమ ప్రజలకు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని అందిస్తున్నట్టు ప్రకటించాయి. ఈ నిర్ణయంతో లక్షలాది మందికి ఊరట కలగనుంది. విక్టోరియా రాష్ట్రంలో మార్చి 31 నుంచి నెల రోజుల పాటు మెట్రోపాలిటన్, వి/లైన్ సర్వీసుల పరిధిలోని రైళ్లు, ట్రామ్‌లు, బస్సుల్లో ప్రయాణం పూర్తిగా ఉచితం. ఇంధన ఖర్చుల ఒత్తిడిని తగ్గించేందుకు ఈ తాత్కాలిక చర్య తీసుకున్నామని విక్టోరియా ముఖ్యమంత్రి జసింతా అల్లన్ తెలిపారు. "ఇది అన్ని సమస్యలను పరిష్కరించకపోయినా, ప్రజలకు తక్షణ సహాయం అందిస్తుంది" అని ఆమె వివరించారు. ఈ నిర్ణయంతో ప్రజలు నెలకు సుమారు 220 డాలర్ల వరకు ఆదా చేసుకుంటారని అంచనా. అదేవిధంగా, టాస్మానియా రాష్ట్రంలో మార్చి 30 నుంచి జూలై 1 వరకు మూడు నెలల పాటు బస్సులు, ఫెర్రీ సేవలను ఉచితంగా అందిస్తున్నట్టు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి జెరెమీ రాక్‌లిఫ్ ప్రకటించారు. ఈ కాలంలో తమ రాష్ట్ర ప్రజలు ప్రజా రవాణాకు ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. మధ్యప్రాచ్యంలో ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా మధ్య యుద్ధ పరిణామాలతో ఇంధన సరఫరాలో అంతరాయాలు ఏర్పడి ఆస్ట్రేలియాలో పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. అనేక ప్రాంతాల్లో ఇంధన కొరత ఏర్పడి వ్యవసాయం, మైనింగ్ రంగాలపై ప్రభావం పడింది. ఇది దేశంలో ద్రవ్యోల్బణం పెరగడానికి కూడా కారణమవుతోంది. ప్రస్తుత పరిస్థితులపై ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ స్పందిస్తూ, సమీప భవిష్యత్తులో ఇంధన సరఫరాకు ఎలాంటి ఢోకా లేదని ప్రజలకు భరోసా ఇచ్చారు. అయితే, న్యూ సౌత్ వేల్స్ వంటి ఇతర రాష్ట్రాలు మాత్రం ఇలాంటి ఉచిత పథకాలను ప్రకటించేది లేదని స్పష్టం చేశాయి.

## రష్యా ఓడరేవుపై ఉక్రెయిన్ పంజా

### నిలిచిన ఇంధన ఎగుమతులు

మాస్కో: ఉక్రెయిన్‌తో యుద్ధంలో రష్యాకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. దేశ ఆర్థిక వ్యవస్థకు గుండెకాయలాంటి ఉస్త్-లుగా ఓడరేవుపై ఉక్రెయిన్ డ్రోన్లతో విరుచుకుపడింది. బాల్టిక్ సముద్ర తీరంలో ఉన్న ఈ పోర్టులోని గ్యాస్ టెర్మినల్‌పై జరిగిన దాడితో భారీగా మంటలు చెలరేగాయి. ఫలితంగా, అక్కడి కార్యకలాపాలు పూర్తిగా నిలిచిపోయాయి. సెయింట్ పీటర్స్‌బర్గ్‌కు సమీపంలో ఉన్న ఉస్త్-లుగా పోర్టు రష్యా ఇంధన ఎగుమతులకు అత్యంత కీలకమైన కేంద్రం. ఐరోపా, ఆసియా దేశాలకు ఇక్కడి నుంచే అధిక మొత్తంలో చమురు, గ్యాస్ సరఫరా అవుతాయి. ఉక్రెయిన్ ప్రయోగించిన సుదూర శ్రేణి డ్రోన్లు రష్యా గగనతల రక్షణ వ్యవస్థలను దాటుకుని, నేరుగా గ్యాస్ నిల్వ ట్యాంకర్లను ఢీకొట్టాయి. దీంతో అక్కడ పెద్ద ఎత్తున అగ్నిప్రమాదం సంభవించి, కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రష్యా యుద్ధ సామర్థ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఉక్రెయిన్ గత కొంతకాలంగా ఇలాంటి దాడులకు పాల్పడుతోంది. రష్యాలోని చమురు శుద్ధి కర్మాగారాలు, ఇంధన నిల్వ కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటోంది. తాజా దాడిలో చమురు శుద్ధి యంత్రాలు (ఫ్రాక్షనేషన్ టవర్లు) దెబ్బతినడంతో రష్యా ఎగుమతులపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

## చర్చలకు ఇరాన్ 5 షరతులు

టెహ్రాన్: అమెరికా, ఇరాన్ మధ్య గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు తెరపడే సూచనలు కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ మధ్యవర్తిత్వంతో చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగా ఉన్నామని ఇరాన్ ప్రకటించింది. అయితే, చర్చల ప్రక్రియ ప్రారంభం కావాలంటే అమెరికా తమ ఐదు షరతులను తప్పనిసరిగా అంగీకరించాలని స్పష్టం చేసింది. ఇరాన్ విధించిన షరతుల్లో ప్రధానంగా.. తమ భూభాగంపై, ముఖ్యంగా ఇంధన వనరులపై అమెరికా, దాని మిత్రదేశాలు చేస్తున్న దాడులను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేసింది. ఇరాన్ ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని విధించిన వాణిజ్య, చమురు ఆంక్షలన్నింటినీ పూర్తిగా ఎత్తివేయాలని కోరింది. అలాగే, పశ్చిమాసియా ప్రాంతం నుంచి, ముఖ్యంగా తమ సరిహద్దుల నుంచి అమెరికా సైనిక బలగాలను ఉపసంహరించుకోవాలని స్పష్టం చేసింది. వీటితో పాటు, యుద్ధం వల్ల దెబ్బతిన్న తమ చమురు బావులు, ఇతర మౌలిక సదుపాయాలకు అమెరికా నష్టపరిహారం చెల్లించాలని, తమ దేశ సార్వభౌమాధికారాన్ని గౌరవిస్తూ అంతర్గత విషయాల్లో జోక్యం చేసుకోకూడదని ఇరాన్ తేల్చిచెప్పింది. ఖతార్, ఒమన్, స్విట్జర్లాండ్ వంటి దేశాలు ఈ చర్చల్లో మధ్యవర్తిత్వం వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## వయ్యారి చిత్రం





## నేను సినిమాలు చూడను



బాలీవుడ్ స్టార్ హీరో అమిర్ ఖాన్ సినిమాలు తీస్తాను కానీ చూడనని స్వయంగా ఓ ఇంటర్వ్యూలో వెల్లడించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. వందల కోట్లు వసూలు చేసే బ్లాక్ బస్టర్ చిత్రాలు తీసే అమీర్ ఖాన్‌కు, అసలు సినిమాలు చూసే అలవాటే లేదట. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన చెప్పిన ఓ షాకింగ్ నిజం ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయిపోయింది. అసలు ఒక స్టార్ హీరో అయ్యుండి సినిమాలకి ఎందుకు దూరంగా ఉంటారో అమీర్ ఇలా వివరించారు: "నాకు చిన్నప్పటి నుండి పుస్తకాలు చదవడం అంటేనే ప్రాణం. మాది చాలా పద్ధతిగా ఉండే కుటుంబం కావడంతో, సినిమాల విషయంలో మా అమ్మానాన్నలు చాలా స్ట్రిక్ట్‌గా ఉండేవారు. దూరదర్శన్‌లో వచ్చే పాత నలుపు-తెలుపు చిత్రాలు తప్ప వేరేవి చూసే ఛాన్స్ ఇచ్చేవారు కాదు. ముఖ్యంగా రొమాంటిక్ మూవీస్ అంటే మా ఇంట్లో అస్సలు ఒప్పుకునేవారు కాదు. అలా చిన్నతనం నుండే నాకు సినిమాల కంటే పుస్తకాలతోనే ఎక్కువ స్నేహం ఏర్పడింది" అని తన గతాన్ని గుర్తు చేసుకున్నారు. 18 ఏళ్ల వయసులోనే అసిస్టెంట్ డైరెక్టర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అమీర్, తన అలవాటును ఒక ఫన్నీ ఉదాహరణతో చెప్పారు. 'కొందరు ఫుట్‌బాల్ ఆడతారు, మరికొందరు ఫుట్‌బాల్ చూస్తారు. నేను మొదటి రకం. నేను సినిమాలు తీస్తాను కానీ, అస్సలు చూడను. హాలీవుడ్‌లో ఏం జరుగుతుందో, లేటెస్ట్ మూవీస్ ఏవో నాకు అస్సలు తెలియదు. నేను నా సొంత ప్రపంచంలో ఉంటాను' అని నవ్వుతూ చెప్పారు. అశోక్ కుమార్, దిలీప్ కుమార్ వంటి పాతతరం లెజెండ్స్ సినిమాలు తప్ప తను కొత్త చిత్రాలు పెద్దగా చూడనని అమీర్ తెలిపారు.

## విజయ్‌తో పెళ్లి రూమర్స్ వచ్చింది నిజమే



కొంతకాలం క్రితం మెగా డాటర్ నిహారిక, విజయ్ దేవరకొండ పెళ్లి చేసుకోబోతున్నారని పెద్ద ఎత్తున పుకార్లు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఆ రూమర్స్‌పై నిహారిక క్లారిటీ ఇచ్చింది. నిహారిక తాజాగా నిర్మించిన రాకాస చిత్రం ఏప్రిల్ 3న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమెకు గతంలో వచ్చిన పెళ్లి పుకార్లపై ప్రశ్న ఎదురైంది. దీనికి స్పందించిన నిహారిక... కొంతకాలం క్రితం తాను విజయ్ దేవరకొండ పెళ్లి చేసుకోబోతున్నట్లు పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయని తెలిపింది. అదే సమయంలో అనుకోకుండా తాము ఇద్దరం ఒక సినిమా ఈవెంట్‌లో కలిసినట్లు చెప్పింది. ఆ సమయంలో ఆ వార్తలు మరింత వైరల్ అవుతుండటంతో, విజయ్ దేవరకొండ స్వయంగా స్పందిస్తూ.. నిహారిక తనకు చెల్లెలు లాంటిదని క్లారిటీ ఇచ్చారని నిహారిక వెల్లడించింది. అలాగే తాను నటించిన గీత గోవిందం సినిమాలో నాగబాబు తనకు తండ్రి పాత్రలో నటించారని, అందుకే నిహారికను చెల్లెలుగా భావిస్తానని విజయ్ అప్పట్లో చెప్పారని తెలిపింది. ఇక నిహారిక నిర్మించిన రాకాస చిత్రంలో సంగీత్ శోభన్ హీరోగా నటించగా, నయన్ సారిక హీరోయిన్‌గా నటించింది. ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించారు.

## చిరంజీవిని విమర్శించిన వాళ్లు బాగుపడరు






టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ వీవీ వినాయక్ మెగాస్టార్ చిరంజీవిపై తనకున్న అభిమానాన్ని చాటుకుంటూనే, ఆయన్ని విమర్శించే వారికి గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఇటీవల ఓ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వినాయక్ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చిరంజీవి ఎంతో నిష్కల్మషమైన మనసున్న వ్యక్తి అని, ఆయన ఎప్పుడూ అందరూ బాగుండాలని కోరుకుంటారని వినాయక్ కొనియాడారు. 'చిరంజీవిని ఎవరైతే అనవసరంగా విమర్శిస్తారో, వారు ఎప్పటికీ బాగుపడరు. అలా విమర్శించి కెరీర్ నాశనం చేసుకున్న వారు, పతనమైన వారు వందల మంది నాకు తెలుసు' అని వినాయక్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తెలంగాణ గద్దర్ అవార్డుల వేడుకలో చిరంజీవి మాట్లాడుతూ.. ఏపీలో కూడా నంది అవార్డులను పునరుద్ధరించాలని కోరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చిరుపై వస్తున్న కొన్ని విమర్శలను వినాయక్ తీవ్రంగా ఖండించారు. రాజకీయాలకు అతీతంగా అందరూ గౌరవించే ఒక గొప్ప వ్యక్తిపై బురదజల్లడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. చిరంజీవి లాంటి వ్యక్తి గురించి మాట్లాడేటప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని పరోక్షంగా హెచ్చరించారు.

## అందుకే హీరోయిన్ అయ్యా

సాధారణంగా మధ్యతరగతి కుటుంబాల్లో పిల్లలు డాక్టర్లో? ఇంజనీర్లో? కావాలని తల్లిదండ్రులు కోరుకుంటారు. ముఖ్యంగా సినిమా రంగుల ప్రపంచం అంటే ఒక రకమైన భయం, అభద్రతా భావం ఉండటం సహజం. కానీ నటి మాళవిక నాయర్ విషయంలో కథ పూర్తిగా భిన్నం. తన తండ్రి కన్న కలనే తన శ్వాసగా మార్చుకుని నేడు టాలీవుడ్‌లో ప్రతిభావంతమైన నటిగా ఆమె గుర్తింపు తెచ్చుకున్నారు. సినిమా నేపథ్యం లేకపోయినప్పటికీ మాళవిక తండ్రికి వెండితెరపై మెరవాలనే బలమైన కోరిక ఉండేది. కొన్ని అనివార్య కారణాల వల్ల ఆయన నటుడు కాలేకపోయారు. అయితే తనలో మిగిలిపోయిన ఆ అసంతృప్తిని తన కుమార్తె విజయంలో వెతుక్కున్నారు. తండ్రి ఆశయాన్ని కుమార్తెపై బలవంతంగా రుద్దకుండా ఆమెలోని నటన పట్ల ఉన్న ఆసక్తిని గమనించి ఆమెను ప్రోత్సహించి సరైన మార్గంలో నడిపించారు. చాలామంది తల్లిదండ్రులు సినిమా అంటే వద్దు అని వారించే ఈ రోజుల్లో, మాళవిక తండ్రి ఆమెకు వెన్నుముకగా నిలిచారు. కేరళకు చెందిన బ్యూటీ తెలుగులో ఎవడే సుబ్రహ్మణ్యం, కళ్యాణ వైభోగమే విజేత సహా దాదాపు పది సినిమాల్లో నటించి తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకుంది. గ్లామర్ కంటే నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తండ్రి గర్వపడేలా కెరీర్‌ను నిర్మించుకుంటుంది. ఈ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. బయటి వ్యక్తులకు సినిమా గ్లామర్ కనిపిస్తుంది కానీ దాని వెనుక ఉండే శ్రమ, ఒత్తిడి మాళవిక తండ్రికి తెలుసు. అందుకే ఆమె చదువును దెబ్బతినయకుండా సినిమా రంగంలో మెళ కువలు నేర్చుకునేలా ఆయన జాగ్రత్త పడ్డారు. తన తండ్రి తనపై ఉంచిన నమ్మకమే తనను ఈ స్థాయికి చేర్చిందని మాళవిక పేర్కొన్నారు.





## మీకు అందాల విందే: కృతిసనన్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కృతి సనన్. మహేశ్ బాబు, నాగచైతన్య వంటి లీడింగ్ హీరోలతో నటించిన ఈ బ్యూటీ ప్రస్తుతం హిందీ సినిమాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. కృతి సనన్ ప్రస్తుతం కాక్‌టెయిల్ 2 సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం జూన్ 19న గ్రాండ్‌గా విడుదల కానుంది. మోడ్రన్ లవ్, ఫ్రెండ్‌షిప్ నేపథ్యంలో రాబోతున్న ఈ చిత్రంలో తన పాత్ర తన కెరీర్‌లో ఇప్పటివరకు పోషించనివిధంగా చాలా హాటెస్ట్ అండ్ బోల్డ్‌గా సాగుతుందని చెబుతోంది కృతిసనన్. అంతేకాదు తన రోల్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేయడం ఖాయమంటోంది. ఈ మూవీలో రష్మిక మందన్నా, షాహిద్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో రష్మిక మందన్నా, కృతిసనన్ పార్ట్‌నర్స్‌గా కనిపించబోతుండగా.. ఈ కాంబో కథనాన్ని ఆసక్తికరంగా సాగేలా చేస్తుందట. తాజా టాక్ ప్రకారం ఈ ఇద్దరు ఫీ మేల్ స్టార్ల మధ్య వచ్చే సన్నివేశాలు చాలా బోల్డ్‌గా ఉండబోతున్నాయి. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మరో ప్రయోగాత్మక సినిమాతో ప్రేక్షకులను థ్రిల్ అందించడం పక్కా అయిపోయినట్టే. హోమి అడంజనియా డైరెక్ట్ చేస్తున్న కాక్‌టెయిల్ 2 థీమ్, ప్రజెంటేషన్ చాలా బోల్డ్‌గా ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. డేరింగ్ స్టోరీ లైన్, స్టన్నింగ్ కాంబోలో వస్తున్న రాబోతున్న ఈ చిత్రంపై ఇప్పటికే అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.

## బాలయ్య కోసం రంగంలోకి



నటసింహ బాలకృష్ణ 111వ చిత్రం గోపీచంద్ మలినేని దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. వీరసింహారెడ్డి వంటి మాస్ బ్లాక్ బస్టర్ తర్వాత ఇద్దరి కలయికలో రూపొందుతున్న మరో మాస్ చిత్రం కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఇప్పటికే ఇందులో ఓ హీరోయిన్‌గా లేడీ సూపర్ స్టార్ నయనతార ఎంపికైంది. ఇప్పటికే ఇద్దరి కాంబినేషన్ లో కొన్ని హిట్ సినిమాలున్నాయి. ఈ నేపథ్యంలో ఈ కాంబో ఫెయిలవ్వదనే సెంటిమెంట్ కూడా సినిమాకు కలిసొస్తుంది. తాజాగా ఈ చిత్రంలో మరో నాయికగా పూజాహెగ్డే పేరును పరిశీలిస్తున్నట్లు చర్చకొచ్చింది. అదే నిజమైతే పూజాహెగ్డే కల సాధ్యమైనట్టే. ప్రస్తుతం పూజా హెగ్డే తెలుగులో బలమైన కమ్ బ్యాక్ కోసం ఎదురు చూస్తోన్న సంగతి తెలిసిందే. సౌత్ కంబ్యాక్ అనంతరం చేతిలో తమిళం, హిందీలో కొన్ని పెద్ద ప్రాజెక్టులు ఉన్నప్పటికీ టాలీవుడ్‌లో మళ్ళీ తన మార్కు చూపే ప్రయత్నాలు చాలా కాలంగా చేస్తోంది.

ఈవార్తలు
క్రీడావాణి SPORTS




# ముంబై రికార్డు ఛేదన



ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌ను ముంబై ఇండియన్స్ విజయంతో ఆరంభించింది. ఆరంభ మ్యాచ్ ఫోబియాను అధిగమిస్తూ రికార్డు విజయంతో కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ముంబై చెక్ పెట్టింది. 221 పరుగుల భారీ ఛేదనలో ఓపెనర్లు రోహిత్ శర్మ(78), రియాన్ రికెల్టన్(81) అటాకింగ్ గేమ్‌తో విరుచుకుపడ్డారు. పవర్ ప్లేలో 80 పరుగులతో గట్టి పునాది వేసిన ఈ ద్వయం మ్యాచ్‌ను ముంబైవైపు తిప్పింది. వీరిద్దరు ఔటైనా కెప్టెన్ హార్దిక్ పాండ్యా (18 నాటౌట్), తిలక్ వర్మ(20)లు ఆడుతూపాడుతూ లాంఛనం పూర్తి చేశారు. పంతొమ్మిదో సీజన్ రెండో మ్యాచ్‌లోనూ రెండొందల లక్ష్యం సరిపోలేదు. వాంఖడేలోనూ బ్యాటర్ల విధ్వంసానికి బౌలర్లు తేలిపోగా ముంబై ఇండియన్స్ బోణీ కొట్టింది. కోల్‌కతా నైట్ రైడర్స్ నిర్దేశించిన 221 పరుగుల భారీ ఛేదనలో ముంబై ఓపెనర్లు రోహిత్ శర్మ(78), రియాన్ రికెల్టన్(81) బౌండరీలతో రెచ్చిపోయారు. ఫుల్ షాట్లతో హిట్‌మ్యాన్, స్టన్నింగ్ షాట్లతో రికెల్టన్ అలరించగా పవర్ ప్లేలోనే 80 పరుగులు దాటిన ముంబై స్కోర్ బోర్డు ఆ తర్వాతా పరుగులు పెట్టింది. మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి ఓవర్లో దొరికిన బంతిని దొరికినట్టు బౌండరీకి పంపిన రోహిత్ బంతుల్లో అర్ధ శతకం సాధించాడు. కాసేపటికే 24 బంతుల్లో రికెల్లన్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా కొండంత లక్ష్యం కాస్త మంచు ముక్కలా కరిగిపోయింది. అనుకుల్ రాయ్ డైవింగ్ క్యాచ్‌తో రోహిత్ ఔటైనా ఇంప్యాక్ట్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్(16) ఉన్నంత సుపు ధనాధన్ ఆడాడు. ఫిఫ్టీతో చెలరేగిన రికెల్టన్ మెరుపు త్రోకు రనటవ్వగా.. అప్పటికే ముంబై గెలుపువాకిట నిలిచింది. 37 పరుగులు అవసరమైన వేళ తిలక్ వర్మ(20)తో కలిసి కెప్టెన్ హార్దిక్ పాండ్యా(18 నాటౌట్) లాంఛనం పూర్తి చేశారు. 6 వికెట్ల తేడాతో గెలుపొందిన ముంబై రెండు పాయింట్లు దక్కించుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా నైట్ రైడర్స్ భారీ స్కోర్‌తో ముంబై ఇండియన్స్‌కు సవాల్ విసిరింది. ముంబై కంచుకోట వాంఖడేలో ఓపెనర్లు అజింక్యా రహానే(67), ఫిన్ అలెన్(37)లు శుభారంభంతో కోల్‌కతా ఇన్నింగ్స్‌కు ఊపపునిచ్చారు. డేంజరస్ ఓపెనర్ అలెన్ ఔటైనా.. అర్ధ శతకంతో రెచ్చిపోయిన రహానేకు అంగ్‌క్రిష్ రఘువంశీ(51) మెరుపులు తోడవ్వగా ముంబై బౌలర్లు డీలా పడ్డారు. డెత్ ఓవర్లలో వైస్ కెప్టెన్ రింకూ సింగ్(33 నాటౌట్) తన స్టయిల్ విధ్వంసంతో కోల్‌కతా నాలుగు వికెట్ల నష్టానికి 220 పరుగులు చేసింది.



## ధోనీకి 4 వారాలు విశ్రాంతి!

ఐపీఎల్-2026 సీజన్ ఆరంభానికి ముందే ఎంఎస్ ధోని రూపంలో చెన్నై సూపర్ కింగ్స్‌కు గట్టి ఎదురు దెబ్బ తగిలిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం పిక్క కండరాల గాయంతో ధోని.. తొలి రెండు వారాల్లో జరిగే మ్యాచ్‌లకు దూరం కానున్నాడని సీఎస్‌కే మేనెజ్‌మెంట్ ఇప్పటికే స్పష్టం చేసింది. అతడికి రెండు వారాల విశ్రాంతి అవసరమని వైద్యులు అంచనా వేశారు. కానీ ఇప్పుడు ఎంఎస్ కోలుకోవడానికి నాలుగు నుంచి వారాల సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. దీంతో అయితే మిస్టర్ కూల్ ఇప్పుడు ఏప్రిల్ చివరి వారం వరకు అందుబాటులో ఉండకపోవచ్చు అని పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. అంటే ధోని దాదాపు 6 మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చు. ధోని తిరిగి మళ్లీ ఏప్రిల్ 23న వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగే మ్యాచ్‌లో ఆడే అవకాశముంది.

# మళ్లీ రింగ్‌లోకి మేరీకోమ్



భారత బాక్సింగ్ దిగ్గజం మేరీ కోమ్ మళ్లీ రింగ్‌లో అడుగుపెట్టనుంది. వీడ్కోలు పలికిన మణిపూర్ మణిపూస ఇకపై ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో చెలరేగాలని భావిస్తోంది. వయోపరిమితి కారణంగా అమెచ్యూర్ బాక్సింగ్‌లో పోటీ పడేందుకు అవకాశం లేనందున ప్రొషెషన్ బాక్సింగ్ మీద కన్నేసినట్టు ఆమె తెలిపింది. ఆదివారం ఫిట్ ఇండియా 67వ సైకిల్ ర్యాలీలో పాల్గొన్న ఆమె ఈ విషయాన్ని ధ్రువీకరించింది. మహిళా బాక్సింగ్‌లో లెజెండ్‌గా పేరొందిన మేరీ కోమ్ కొత్త ఇన్నింగ్స్ ఆరంభించనుంది. కొన్నాళ్లుగా బాక్సింగ్‌కు దూరమైన ఆమె త్వరలోనే ప్రొఫెషనల్ బాక్సింగ్‌లో మెరవాలని భావిస్తోందీ ఒలింపిక్ కాంస్య పతక విజేత. 'ఆరుసార్లు వరల్డ్ ఛాంపియన్‌షిప్ గెలుపొందడం చాలా గొప్ప విషయం. వయోపరిమితి కారణంగా దేశం తరఫున అమెచ్యూర్ బాక్సింగ్ ఆడే అవకాశం లేని పరిస్థితి. 'ఈ సమయంలో నాముందున్న ఆప్షన్ ప్రొఫెషనల్ బాక్సింగ్. ప్రస్తుతం ఈ ఆట గురించి ఆలోచిస్తున్నా. ఈ వయసులోనూ నాలో చేవ తగ్గలేదని ప్రపంచానికి చాటాలనుకుంటున్నా. వయసుతో సంబంధం లేకుండా సాధ్యమైనన్ని రోజులు ఫిట్‌గా ఉండాలని అనకుంటున్నా' అని 43 ఏళ్ల మేరీకోమ్ వెల్లడించింది.

## చరిత్ర సృష్టించిన
# సునీల్ నరైన్



కోల్‌కతా నైట్‌రైడర్స్ స్టార్ ఆల్‌రౌండర్ సునీల్ నరైన్ చరిత్ర సృష్టించాడు. 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఓవర్‌సీస్ ప్లేయర్‌గా నిలిచాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా ముంబై ఇండియన్స్‌తో ఆదివారం వాంఖడే వేదికగా జరిగిన మ్యాచ్‌తో సునీల్ నరైన్ ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడిన అజింక్యా రహానే.. తమ ఓవర్‌సీస్ ఆటగాళ్ల జాబితాలో సునీల్ నరైన్ ఉన్నాడని చెప్పాడు. సునీల్ నరైన్‌కు ఇది 190వ ఐపీఎల్ మ్యాచ్. ఈ క్రమంలో అతను ముంబై ఇండియన్స్ మాజీ ఆల్‌రౌండర్, సహచర విండీస్ ప్లేయర్ కీరన్ పోలార్డ్‌ను అధిగమించాడు. పొలార్డ్ 189 మ్యాచ్‌లు ఆడి ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ముంబై ఇండియన్స్ జట్టుకు బౌలింగ్ కోచ్‌గా సేవలు అందిస్తున్నాడు. అత్యధిక ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన ఓవర్‌సీస్ ఆటగాళ్లలో సునీల్ నరైన్(190) తర్వాత కీరన్ పొలార్డ్(189), ఏబీ డివిలియర్స్(184), డేవిడ్ వార్నర్(184), డ్వేన్ బ్రావో(161) ఉన్నారు.



## హామిల్టన్ రికార్డ్ బద్దలు!

ఫార్ములా 1 (ఎఫ్1) ప్రపంచం ఇప్పుడు ఒక కొత్త పేరుతో మారుమోగిపోతోంది. ఆండ్రియా కిమి ఆంటోనెల్లి అనే 19 ఏళ్ల కుర్రాడు సంచలన విజయంతో చరిత్ర సృష్టించాడు. తాజాగా జరిగిన జపనీస్ గ్రాండ్ ప్రిక్స్‌లో ఆంటోనెల్లి అద్భుత విజయం సాధించడమే కాకుండా.. దాదాపు రెండు దశాబ్దాలుగా చెక్కుచెదరకుండా ఉన్న ఒక అరుదైన రికార్డును బద్దలు కొట్టాడు. కేవలం 19 ఏళ్ల, 6 నెలల, 28 రోజుల వయస్సులోనే డ్రైవర్ల ఛాంపియన్‌షిప్‌లో అగ్రస్థానానికి చేరిన అతి పిన్న వయస్కుడైన రేసర్‌గా ఆంటోనెల్లి నిలిచాడు. మెర్సిడెస్ బృందం తరపున ఆడుతున్న ఈ కుర్రాడు.. సుజుకా సర్క్యూట్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి.. ఈ ఛాంపియన్‌షిప్‌లో 9 పాయింట్ల ఆధిక్యాన్ని సాధించాడు. సాధారణంగా ఫార్ములా 1లో రాణించాలంటే కేవలం వేగం ఉంటే సరిపోదు, అపారమైన అనుభవం, పరిణతి అవసరం. కానీ ఆంటోనెల్లి 20 ఏళ్లు కూడా నిండకముందే అతి చిన్న వయసులో ఛాంపియన్‌షిప్ లీడర్లుగా నిలిచిన హామిల్టన్, అలోన్సో, వెటెల్, వెర్‌స్టాపెన్ అందరూ తర్వాత కాలంలో 'ప్రపంచ ఛాంపియన్లు'గా ఎదిగారు. ఇప్పుడు ఆంటోనెల్లి కూడా అదే బాటలో పయనిస్తున్నాడు.



# రెండేళ్ల నిషేధం సరిపోదు: గావస్కర్

ఐపీఎల్ నుంచి చివరి క్షణంలో వైదొలిగే క్రికెటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీసీఐకి మాజీ దిగ్గజ ఆటగాడు సునీల్ గావస్కర్ సూచించారు. వేలంలో ఎంపికైన తర్వాత ఆటగాళ్లు వైదొలగకుండా నిరోధించడానికి ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధన బలంగా లేదని అభిప్రాయపడ్డారు. ఈ రూల్‌లో మార్పులు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు జరగకుండా అడ్డుకోవచ్చని తెలిపారు. 'ఇది చాలా క్లిష్టమైన నిర్ణయం. బెన్ డకెట్ గత యాషెస్ సిరీస్‌లో బాగా ఆడాడు. ది హండ్రెడ్ లీగ్‌లో అతడు రూ. 2 కోట్లు దక్కించుకున్నాడు.



అక్కడ మంచి ప్రైస్ రావడంతో ఐపీఎల్ ఛాన్స్ వదిలేసి ఉండొచ్చు. టెస్టు కెరీర్‌పై దృష్టి పెట్టేందుకు రావడం లేదని బయటకు చెప్పి ఉండొచ్చని అర్థమవుతోంది. ఇలాంటి సమస్యలకు బీసీసీఐ చెక్ పెట్టాలి. రెండేళ్ల బ్యాన్ సరిపోదు. అది ఎవరిపైనా ప్రభావం చూపించదు. అందుకే బీసీసీఐ కఠినమైన నిబంధనలు తీసుకురావాలి' అని గావస్కర్ వెల్లడించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధన ప్రకారం.. ఎవరైనా ఓవర్సీస్ ప్లేయర్ అనుమతి లేకుండా వైదొలిగితే అతడిపై రెండేళ్ల నిషేధం పడుతుంది. కుటుంబ లేదా వైద్యపరమైన కారణాలు ఉంటే.. ఆ ప్లేయర్లకు బీసీసీఐ అనుమతి ఇస్తుంది. ఎక్కువగా ఇంగ్లాండ్‌కు చెందిన క్రికెటర్లే ఐపీఎల్‌ను వదిలిపెడుతుండటం గమనార్హం. సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్ క్లాసెన్ క్యాచ్ వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. దీనిపై గావస్కర్ స్పందిస్తూ.. 'థర్డ్ అంపైర్ మరికాస్త సమయం కేటాయిస్తే బాగుంటుంది. సమీక్షించేందుకు తొందరెందుకు? ఫిల్ సాల్ట్ బౌండరీ లైన్‌ను టచ్ చేసినట్లు కొందరికి అనిపించింది. ఇలాంటి కఠినమైన నిర్ణయాలు తీసుకొనేటప్పుడు జాగ్రత్త వహించాలి. బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద బ్యాటర్‌కు ఛాన్స్ రావాలి. అందుకే, నాకు ఈ నిర్ణయం సరిగ్గా అనిపించలేదు' అని గావస్కర్ వెల్లడించారు.



## సెహ్వాగ్, అశ్విన్
# సరదా సంభాషణ

ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన తొలి మ్యాచ్ సందర్భంగా టీమిండియా మాజీ క్రికెటర్లు వీరేంద్ర సెహ్వాగ్, రవిచంద్రన్ అశ్విన్ మధ్య సరదా సంభాషణ చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌తో హిందీ కామెంటేటర్‌గా రవిచంద్రన్ అశ్విన్ అరంగేట్రం చేశాడు. కొత్తగా హిందీ కామెంట్రీ ప్యానెల్‌లోకి వచ్చిన అశ్విన్‌కు సీనియర్‌గా సెహ్వాగ్ కొన్ని సూచనలు చేశాడు. 'ఈ రోజు మనం లాజిక్, ఆలోచనతో కాకుండా మనసుతో మాట్లాడుదాం.'అని సెహ్వాగ్ అన్నాడు. వెంటనే అశ్విన్ స్పందిస్తూ.. 'మా తల్లిదండ్రులు ఏదైనా మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలని, ఆలోచించకుండా ఏదీ అనకూడదని నేర్పించారు. మీరు మాత్రం దానికి విరుద్ధంగా చెబుతున్నారు.'అని అశ్విన్ అడిగాడు. దానికి సెహ్వాగ్ తనదైన శైలిలో బదులిచ్చి నవ్వులు పూయించాడు. అశ్విన్‌కు యూట్యూబ్ ఛానెల్ ఉన్న విషయాన్ని ప్రస్తావిస్తూ.. అదిరిపోయే సమాధానమిచ్చాడు. 'కొందరు వ్యక్తులు కావాలనే ఆలోచించి మాట్లాడుతారు. వారు ఏమనుకుంటారంటే.. 'ఈ ప్లేయర్‌కు ఎక్కువ మంది అభిమానులు ఉన్నారు.. నేను గనుక అతని గురించి నెగటివ్‌గా మాట్లాడితే.. నా ఫాలోవర్లు తగ్గిపోతారు. అదే పాజిటివ్‌గా మాట్లాడితే.. నా ఫాలోవర్లు పెరుగుతారు' అని భావిస్తారు.'అని సెహ్వాగ్ చెప్పాడు. దాంతో అక్కడ నవ్వులు పూసాయి.

ఈవార్తలు
# ప్రజావాణి
www.evarthalu.com
నేటి ఈవార్తలు
సోమవారం 30-3-2026, జగిత్యాల

నేటి ఈవార్తలు | సంపాదకీయం | Editorial

## నో కింగ్స్.. ప్రజాస్వామ్య హెచ్చరిక

అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాల అనంతరం ఆ దేశ వీధుల్లో మళ్లీ ఆందోళనలు మొదలయ్యాయి. 'నో కింగ్స్' (రాజులు వద్దు) అనే నినాదంతో వేలాది మంది ప్రజలు డొనాల్డ్ ట్రంప్ గెలుపును వ్యతిరేకిస్తూ రోడ్లపైకి వస్తున్నారు. ప్రపంచంలోనే అత్యంత పాతదైన ప్రజాస్వామ్య వ్యవస్థలో, ఒక నాయకుడి ఎన్నికను ఇంత తీవ్రంగా నిరసించడం అమెరికా సమాజంలో నెలకొన్న లోతైన చీలికను ప్రతిబింబిస్తోంది. ఎన్నికల్లో మెజారిటీ సాధించడం ఒక ఎత్తు అయితే, ప్రజలందరి నమ్మకాన్ని గెలవడం మరో ఎత్తు. ట్రంప్ గతంలో తీసుకున్న నిర్ణయాలు, ముఖ్యంగా వలస విధానాలు, మహిళల హక్కులు, పర్యావరణ ఒప్పందాల నుండి వైదొలగడం వంటి అంశాలు ఒక వర్గంలో తీవ్ర భయాందోళనలను రేకెత్తించాయి. తమను పాలించే వ్యక్తి రాజులాగా నిరంకుశంగా వ్యవహరించకూడదన్నదే నిరసనకారుల ప్రధాన ఆవేదన. ఈ నిరసనలు కేవలం ట్రంప్‌కు వ్యతిరేకం మాత్రమే కాదు; ఇవి అమెరికా రాజకీయ ముఖచిత్రంలో కనిపిస్తున్న వైరుధ్యాలకు నిదర్శనం. ఒకవైపు మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అని నమ్మే వర్గం, మరోవైపు తమ ప్రాథమిక హక్కులకు భంగం కలుగుతుందని భావించే వర్గం మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. అధికారంలోకి వచ్చే నాయకుడు తనను వ్యతిరేకించే వారి గొంతును కూడా వినాల్సిన అవసరం ఉందని ఈ ప్రదర్శనలు గుర్తుచేస్తున్నాయి. ఏ దేశంలోనైనా ప్రజాస్వామ్యం విరాజిల్లాలంటే ఎన్నికైన నాయకులు రాజ్యాంగబద్ధంగా, అందరినీ కలుపుకుని పోవాలి. అమెరికా వీధుల్లో వినిపిస్తున్న నో కింగ్స్ నినాదం.. నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చే హెచ్చరిక. ట్రంప్ తన రెండో విడత పాలనలో ఈ అసమ్మతిని ఎలా ఎదుర్కొంటారు, ప్రజల మధ్య ఉన్న ఈ అగాధాన్ని ఎలా పూడుస్తారు అనే దానిపైనే అమెరికా భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.

# వీణావరదండ మండితకరా!



ఈ దేశంలో అనంతకాలంగా కొనసాగుతూ వస్తున్న సనాతన ధర్మం చెప్తున్న ప్రకారం దైవీభావం అమూర్తమైనది. సనాతన ధర్మం చెప్తున్న ప్రకారం దేవీ దేవతలు నిరాకార నిరంజనులు. ఇది నిస్సందేహమయినప్పుడు నామరూపాలు లేని ఒక వస్తువును, ఒక గుణాన్ని ఊహించటం, భావన చేయటం సామాన్యుడికి అసాధ్యమైన అంశం. ఒక వస్తువును చూసినప్పుడో.. దాని రూపాన్ని ఆవాహన చేసినప్పుడో, ఒక గుణం అనుభవంలోకి వచ్చినప్పుడో కానీ, సామాన్యుడైన వాడికి దానిపై ఏకాగ్రత కుదరదు. ఒక అవ్యక్తమైన వస్తువుకు, లేక గుణానికి, లేక శక్తికి నామరూపాలు కల్పించుకుని దాన్ని భావించినప్పు డు మాత్రమే దానిపై ఏకాగ్రత కుదరటం సాధ్యపడుతుంది. ఈ భావన, ఈ అనుభూతి ఉ న్నత స్థాయికి చేరుకున్నప్పుడు నామరహితమైన, రూపరహితమైన ఆ వస్తువు సాక్షాత్కరిస్తుంది. ఆ వస్తువును, ఆ రూపాన్ని, గుణాన్ని సాధించేందుకు ఉపాసన ఒక మార్గం. భారతీయ హిందూ సంప్రదాయం చెప్తున్న పురాణ గాధలు, దేవీతత్త్వం అంతా ఈ నిర్గుణోపాసనను ఆధారం చేసుకున్నదే. ఒక శ్లోకాన్ని తీసుకున్నా.. ఒక కథను పరికించినా.. ఒక భక్తి క్షేత్రాన్ని సందర్శించినా.. అన్నింటా కనిపించేది ఒకటి.. దాని వెనుక దాగి ఉన్న రహస్య కథనం మరొకటి ఉంటుంది. అందులోని పరమార్థం ప్రజలకు.. ప్రజాక్షేమానికి... సంబంధించి.. అనుబంధించి ఉంటుంది.



కోవెల సంతోష్ కుమార్
రచయిత, 9052116463

ఈ కింది శ్లోకం చదవండి..

యాకుందేందు తుషార హార
ధవళా, యా శుభ్ర వస్త్రాన్వితా
యా వీణా వరదండ మండితకరా
యాశ్వేత పద్మాసనా
యా బ్రహ్మాచ్యుత శంకర
ప్రభృతి భిర్దేవైస్సదా పూజితా
సా మాంపాతు సరస్వతీ భగవతీ
నిశ్శేష జాడ్యాపహా

### ఈ శ్లోకానికి అర్థం ఏమిటి?

ప్రపంచంలోని సమస్తమైన సారస్వత సంపదే సరస్వతి. సరస్వతి అంటే వాక్కు, ఆమె చాలా స్వచ్ఛమైనది. వీణా వరదండం చేతపట్టుకుని ప్రకాశిస్తున్నది. తెల్లని తామరపూవుపై కూర్చున్నది. హంసవాహనంపై ఉంది. ఇదంతా సరస్వతిదేవికి ఒక యోగ్యమైన మూర్తి కల్పన. దీని వెనుక ఉన్న అసలు అర్థం ఏమిటి? భావప్రకటనా శక్తికి... సరస్వతి సంకేతం. మరి ఈ సరస్వతి హంసపై ఉండటం ఏమిటి? వీణను చేతిలో పట్టుకోవటం ఏమిటి? దీని వెనుక ఉన్న రహస్యం ఏమిటి? మనం పలికే ప్రతి శబ్దం.. దాని ధ్వని, ఉచ్చారణల వెనుక ఉ న్న పరమార్థమే ఈ వీణా వరదండ మండితకరా అన్న పదంలో నిక్షిప్తమై ఉంది. మనిషి పుట్టినప్పటి నుంచి మాట్లాడుతూనే ఉ న్నాడు. మన నోటి వెంట మాట ఎలా బయటకు వస్తున్నదన్న దానిపై భాషా శాస్త్రవేత్తలు లోతైన పరిశోధనలు చేశారు. మాట అనేది మన నాభిస్థానం వద్ద మొదట ఉ ద్భవిస్తుందనేది భాషా శాస్త్రవేత్తల నిరూపణ. వైజ్ఞానికంగా రుజువైన వాస్తవమిది. నాభిస్థానంలో జన్మించిన శబ్దం వెన్నుపూస ద్వారా ఊర్ధ్వ ముఖంగా పయాణించి, కంఠం చేరుకుని అటు నుంచి ముఖతః అభివ్యక్తమవుతుంది. మనం రోజూ పీలుస్తున్న ప్రాణవాయువుకు, శబ్దానికి ఉన్న సంబంధం ఇక్కడ బయటపడుతుంది. వీణ లోని నాభి వద్ద తీగ మీటితే అక్కడ పుట్టిన శబ్దం తీగల మెట్ల మీదుగా ప్రయాణం చేసి ముఖం నుంచి పలుకుతుంది. ఇక్కడ తీగల మెట్లే వెన్నుపూస. వెన్నుపూసలో ఎముకల నిర్మాణం అచ్చంగా వీణలోని తీగల మెట్లను పోలి ఉంటుంది. అందులోని ఎముకల సంఖ్యకు.. ఇందులోని తీగల మెట్ల సంఖ్య కూడా దాదాపుగా సరిపోలుతుంది. మన శరీర ధర్మానికి సరిగ్గా సరిపోయే కల్పన ఇది. అంటే సరస్వతి మనలోనే ఉన్నదన్నమాట. అంతే కాదు.. వీణ వాదన మన వీనులకు సోకినప్పుడు శరీరం ఎంత ఆహ్లాదాన్ని పొందుతుందో.. శబ్దం ఉ చ్చారణ వల్ల కూడా శరీరానికి ఉల్లాసం కలుగుతుంది. అందుకే శబ్దాలను స్పష్టంగా ఉ చ్చరించాలని సూచించేది. నాభి నుంచి ప్రయాణించే శబ్దం కంఠం వరకూ.. ఆ తరువాత ముఖంలోని అనేక అవయవాలను స్పృశిస్తూ వస్తుంది. ఊపిరితిత్తులు, గొంతులో కండరాలు, నాలుక, దంతాలు, పెదవులు, ముఖంలోని కండరాలు.. ఇలా శరీరంలోని అన్ని అవయవాలను కదిలించి కానీ శబ్దం బయటకు రాదు. ఈ కండరాలకు తగిలిన తరువాత కానీ శబ్దానికి అక్షరాకృతి రాదు. భాషను విస్పష్టంగా పలుకుతున్న కొద్దీ దాని ప్రభావం, ఆయుర్దాయం మీద కూడా తీవ్రంగా ఉంటుంది. ఊపిరితిత్తులకు ప్రాణవాయువుతో పాటు శబ్దమూ ఆధారమే. ప్రాణాయామానికి మూలాధారమైన ప్రణవనాదానికి ఉన్న పరమ ప్రయోజనం ఇదే. ప్రాణానికి, ఊపిరితిత్తులకు బలాన్ని, శక్తిని సమకూర్చే అక్షరం ఓం కారం. ఈరోజు ప్రపంచమంతా ప్రాణాయామం వెంట పడుతోందంటే, వెంపర్లా డుతోందంటే.. కారణం ఈ ఓంకారమే. మన ధర్మం మనకు ఏనాడో దీని గురించి చెప్పు కుంటూ వస్తోంది.

అంతే కాదు.. సరస్వతి బ్రహ్మలోకంలో ఉ ంటుంది. అక్కడ బ్రహ్మసరస్సు ఉందన్నది మరో భావన. ఈ సరస్సును ఆశ్రయించే సరస్వతి నదీరూపంలో ప్రవహిస్తున్నది. బ్రహ్మలోకం అంటే ఏమిటి? బ్రహ్మ శబ్దానికి అర్థాలు ఎన్నైనా ఉండవచ్చు. కానీ బ్రహ్మపదార్థం అనే అందరికీ సామాన్యంగా తెలిసిన మాట ఒకటుంది. ఎవరికీ అంతుపట్టనిది బ్రహ్మపదార్థం అన్నది వాడుక. అంటే అనంతమైన చైతన్య స్థానం ఇది. ఇదే చైతన్యం ఒక లోకం నుంచి మరో లోకానికి విస్తరిస్తూ వస్తోంది. ఆ చైతన్యం పేరే సరస్వతి. సరస్వతిని ప్రవాహరూపంగా అభివర్ణించటానికి మరో కారణమూ ఉంది. నదిలో ప్రవహించే నీరు ఎప్పటికప్పుడు తాజాగా ఉంటుంది. పాతనీరు సముద్రంలో విలీనమవుతుంటే.. కొత్తనీరు చేరి నదిని నిత్యనూతనంగా ఉంచుతుంది. అదే విధంగా ప్రజలు వాడే భాష ఎప్పటికప్పుడు మాట మన నాభిస్థానంవద్ద మొదట ఉద్భవిస్తుందనేది భాషా శాస్త్రవేత్తల నిరూపణ. వైజ్ఞానికంగా రుజువైన వాస్తవమిది. నాభిస్థానంలో జన్మించిన శబ్దం వెన్నుపూస ద్వారా ఊర్ధ్వ ముఖంగా పయాణించి, కంఠం చేరుకుని అటు నుంచి ముఖతః అభివ్యక్తమవుతుంది. పీలుస్తున్న ప్రాణవాయువుకు, శబ్దానికి ఉన్న సంబంధం

ఇక్కడ బయటపడుతుంది. వీణ లోని నాభి వద్ద తీగ మీటితే అక్కడ పుట్టిన శబ్దం తీగల మెట్ల మీదుగా ప్రయాణం చేసి ముఖం నుంచి పలుకుతుంది. ఇక్కడ తీగల మెట్లే వెన్నుపూస. వెన్నుపూసలో ఎముకల నిర్మాణం అచ్చంగా వీణలోని తీగల మెట్లను పోలి ఉంటుంది. అందులోని ఎముకల సంఖ్యకు.. ఇందులోని తీగల మెట్ల సంఖ్య కూడా దాదాపుగా సరిపోలుతుంది. మన శరీర ధర్మానికి సరిగ్గా సరిపోయే కల్పన ఇది. అంటే సరస్వతి మనలోనే ఉన్నదన్నమాట.

కొత్త సొబగులను సంతరించుకుంటూ పరిణామక్రమంగా ఎదుగుతూ ముందుకు సాగుతుంది. కాల ప్రవాహంలో ముందుకు సాగుతున్న కొద్దీ కొన్ని శబ్దాలను భాష వదిలేస్తుంది. మరి కొన్ని కొత్త శబ్దాలను జత చేసుకుంటూ పురోగమిస్తుంది. ఒకరి అంగీకారానంగీకారాలతో దానికి నిమిత్తం లేదు. ఈ పరిణామమే భాషలో మార్పునకు కారణమవుతుంది. భాషకు ఈ మార్పు ఒక సరికొత్త అలంకారం లాంటిది. వెయ్యేళ్లుగా తెలుగు భాషలో, భావనలో, భావుకతలో, అభివ్యక్తిలో వచ్చిన మార్పులు అనేకం. ప్రాఙ్నన్నయ్య కాలం నాటి భాషకు, ఇప్పుడు మనం వాడుతున్న భాషకు మధ్య ఉన్న అంతరం అనంతం. మార్పులకు లోను కాకుండా ఏ భాషా మనజాలదన్నది నిర్వివాదం. భాష జీవనది కాబట్టే సరస్వతిని ప్రవాహమూర్తి అని పిలిచేది. ఇక హంసవాహనం ఎందుకంటే.. హంస పాలను, నీళ్లను వేరు చేస్తుంది. విజ్ఞానం మంచిని, చెడును వేరు చేసి చూపి విజ్ఞతను పెంచుతుంది. ఆ విజ్ఞతకు మూర్తిమంతమే సరస్వతి. ఒక్కమాటలో చెప్పాలంటే స్పష్టమైన శబ్దం, అనుభవం పండిన విజ్ఞానం, ధర్మసహితమైన భావనాత్మకత ఈ మూడూ కలిస్తేనే సరస్వతి. ఆమె వ్యక్తి కాదు. వాగ్వ్యాపారంపైనే ఆధారపడి మనగలుగుతున్న ఈ జగత్తుకు ప్రాణశక్తి.

రచయితలకు ఆహ్వానం!

సమాజాన్ని మేల్కొల్పుదామా..
యువతకు మార్గం చూపుదామా..
విద్యార్థులకు మార్గదర్శనం చేద్దామా..
న్యాయ, వైద్య సలహాలు చెబుదామా..
వ్యాపార మెలకువలు నేర్పుదామా..
మీ జ్ఞానాన్ని పంచే ఆలోచనతో ఉన్నారా..

అయితే, మీ రచనలకు పదును పెట్టండి..
మీ అభిప్రాయాలను రాతగా మార్చండి..
'ప్రజావాణి' వేదికగా ప్రజలకు దగ్గరవ్వండి..
నేటి 'ఈవార్తలు' పత్రికతో మమేకమవ్వండి..
కథలు, కవితలు, వ్యాసాలు ఏవైనా..
మీ సొంత సమాచారం.. మీ బైలైన్‌తో..!



పంపాల్సిన చిరునామా:
మెయిల్: contact@evarthalu.com
వాట్సాప్ నంబర్: 9440455811

This newspaper is Owned and Published by **BOMMAKANTI SHRAVAN KUMAR** from H.No.4-36, Balwanthapoor, Mallial, Jagitial District, Telangana, 505452, Phone Number: 9440455811. Edited by **BOMMAKANTI SHRAVAN KUMAR** and Printed by M/s Kakatiya Printers at #2-24-96/9, Near Sri Krishna Pharma, Laxminarayana Nagar, Ida Uppal, Medchal Malkajgiri District, Telangana, 500039. Corporate Office: #1-5-431/20/4, GS Pride, Plot No.4, Jonnabanda, Old Alwal, Medchal Malkajgiri District, Telangana, 500010. Landline: 040-35673004.